RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 109 పేజీలు - 08 మంగళవారం 17 మార్చి 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## ఎపిలో పదోతరగతి పరీక్షలు ప్రారంభం



- గంట ముందుగానే కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు
- అర గంట ముందుగానే లోపలికి అనుమతి
- క్షుణ్ణంగా పరిశీలించి లోపలికి అనుమతి
- విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి లోకేశ్

**తొలి అక్షరం/అమరావతి, 15:** ఎపిలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా సోమవారం ప్రారంభం అయ్యాయి. గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు

మిగతా2లో...

## మార్చి 31 వరకు తెలంగాణ అసెంబ్లీ

- 20న సభల బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి
- ఉగాది, రంజాన్, శ్రీరామనవమికి సెలవులు
- బిఎసి సమావేశంలో నిర్ణయం

**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 15:** తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మార్చి 31 వరకు జరగనున్నాయి. ఈ మేరకు బీఏసీ సమావేశంలో నిర్ణయించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షత బీఏసీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సమావేశాల నిర్వహణపై కీలక నిర్ణయం తీసుకున్నారు.



మిగతా2లో...

## ఒక మనిషి త్యాగం.. ఒక జాతి గౌరవం

### నివాళి అర్పించిన మంత్రి లోకేశ్



**తొలి అక్షరం/అమరావతి, 15 :** అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా అమరావతి లోని శాఖమూరులో 58 అడుగుల ఎత్తైన భారీ విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు

మిగతా2లో...

# ప్రతి పౌరుడికి అభివృద్ధిలో భాగస్వామ్యం

● ఆమేరకు తెలంగాణ బడ్జెట్ రూపకల్పన ● 2047 తెలంగాణ రైజింగ్ దిశగా అడుగులు ● 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం ● దేశ జీడీపీకి తెలంగాణ 4.99 శాతం అందిస్తోంది ● ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా రాష్ట్ర అభివృద్ధి ● గ్లోబల్ సమ్మిట్ ద్వారా 5 లక్షల 72 వేల కోట్ల పెట్టుబడులు ● హిల్ట్ పాలసీ ద్వారా పరిశ్రమల భూముల బదలాయింపు ● రాష్ట్రంలోని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ● మూసీనది ప్రక్షాళనకు పథకాల రచన చేపట్టాం ● ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరిక ● తెలంగాణ అసెంబ్లీ ● సమావేశాల తొలిరోజు గవర్నర్ ప్రసంగం తొలుత తెలుగులో ప్రసంగం ప్రారంభించిన గవర్నర్ శుక్లా





**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 15:** ప్రతిపౌరుడు అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేలా బడ్జెట్‌ను రూపొందించినట్లు తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతోందన్నారు. 2047 తెలంగాణ రైజింగ్ దిశగా అడుగులు వేస్తున్నట్లు గవర్నర్ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. అసెంబ్లీలో తొలిసారి తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ఆపై గవర్నర్

మిగతా2లో...

## తెలుగు జాతి కోసం ప్రాణ త్యాగం అమరజీవి పొట్టి శ్రీరాములు

### - నివాళి అర్పించిన డిప్యూటి సిఎం పవన్



**తొలి అక్షరం/అమరావతి,మార్చి 15:** తెలుగు జాతి కోసం పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేశారని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. మద్రాస్ ప్రెసిడెన్సిలో తెలుగు ప్రజల ఇబ్బందులను ఆయన గుర్తించి.. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళిగా 58 అడుగుల భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆయన 125వ జయంతి సందర్భంగా అమరావతిలోని శాఖమూరులో ఈ విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో

మిగతా2లో...

## సమావేశాల్లో ఎమ్మెల్యేలు హాజరు కావాల్సిందే..

- అన్ని సమస్యలపై అవగాహనతో సిద్ధం కావాలి
- ప్రతిపక్షాల ప్రశ్నలకు సమాధానాలతో సిద్ధంగా ఉండాలి
- సిఎల్పీ సమావేశానికి కొందరు డుమ్మాపై సీరియస్
- గవర్నర్ ప్రసంగం మనకు రోడ్ మ్యాప్ లాంటిది
- కెసిఆర్ హయాంలో విపక్షానికి మాట్లాడే సమయం ఇవ్వలేదు
- సిఎల్పి సమావేశంలో సిఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు



2లో



## ఆరు గ్యారెంటీలపై అసెంబ్లీలో నిలదీస్తాం

### - గన్‌పార్క్ వద్ద అమరులకు కెటిఆర్ తదితరుల నివాళి

**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 15:** ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పి కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ హయాంలో రైతుబంధు ఠంచనుగా పడేదని గుర్తుచేశారు. అదే కాంగ్రెస్ పాలనలో పంటలు ఎండిపోతున్నా రైతుబంధు దిక్కులేదని మండిపడ్డారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్తూపానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. శాసనసభ సమావేశాలకు ముందు అమరవీరుల స్థూపానికి నివాళులర్పించామని తెలిపారు. అమరవీరుల స్ఫూర్తిని గుర్తుచేసుకుంటూ, వారి త్యాగాలను స్మరించుకుంటూ నివాళులర్పించామని పేర్కొన్నారు. రాష్ట్రంలో వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. రెండున్నరేళ్లవుతున్నా ఆరు గ్యారంటీలకు

మిగతా2లో...

## శాసనసభ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం

- లాంఛనంగా ప్రారంభించిన గవర్నర్ శుక్లా
- పుష్పాంజలి ఘటించిన గవర్నర్, సిఎం, మంత్రులు



**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 15 :** శాసనసభ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. పునరుద్ధరించిన మండలి భవనం ముందు తెలంగాణ తల్లి విగ్రహాన్ని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆవిష్కరించారు. సీఎం , మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌తో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. రాష్ట్ర శాసనసభ ఆవరణలో రాష్ట్ర ఆత్మగౌరవ చిహ్నంగా నూతనంగా రూపొందించిన 'తెలంగాణ తల్లి' విగ్రహాన్ని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా వైభవంగా ఆవిష్కరించారు. ఈ చారిత్రక ఘట్టం రాష్ట్ర ప్రముఖులు, మంత్రుల సమక్షంలో అత్యంత వేడుకగా జరిగింది. అనంతరం విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటించా రు. విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముందు ఒక ప్రత్యేక కార్యక్రమం జరిగింది. అసెంబ్లీ ఆవరణలో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాల వద్ద గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఘనంగా నివాళులర్పించారు. దేశానికి, సమాజానికి వారు చేసిన అసమాన సేవలను నేతలు స్మరించుకు న్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను ఉద్దేశించి మాట్లాడారు. ఈ విగ్రహం కేవలం ఒక నిర్మాణం మాత్రమే కాదని, ఇది తెలంగాణ ప్రజల పోరాట పటిమకు, సంస్కృతికి, ఆత్మగౌరవానికి నిలువెత్తు ప్రతీక అని ఆయన అభివర్ణించారు. రాష్ట్ర అస్తిత్వాన్ని ప్రతిబిం బించేలా ఈ విగ్రహాన్ని తీర్చిదిద్దినట్లు ఆయన పేర్కొన్నారు.

## యుద్ధం ఆగదు.. కాల్పులు విరమించం

● అది అమెరికా కోరిక ● శత్రువు మళ్లీ యుద్ధం మాట ఎత్తకూడదు ● అదే మా లక్ష్యం ● టెహ్రాన్ హెచ్చరిక ● ధ్యప్రాచ్యంలో మళ్లీ మంటలు.. ఆగని యుద్ధం ● చిన్నారుల మరణాలపై ఇరాన్ ఆగ్రహం ● ప్రపంచం ఆందోళన



**తొలి అక్షరం/అమెరికా, 15:** అమెరికా ఇజ్రాయెల్ దళాలు ఇరాన్ అంతటా దాడులను ముమ్మరం చేశాయి, టెహ్రాన్, హమ దాన్ , ఇస్ఫహాన్ వంటి నగరాలపై దాడి చేశా యి, ఇక ఇరాన్ ఇజ్రాయెల్‌ను లక్ష్యంగా చేసు కుని ఎదురు దాడి కొనసాగుతుండగా, అనేక ఇజ్రాయెల్ నగరాల్లో నష్టం వాటిల్లినట్లు సమా చారం. ఇంతలో, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చి, కాల్పుల విరమణ

మిగతా2లో...

## నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం



2లో

# ప్రతి పౌరుడికి అభివృద్ధిలో భాగస్వామ్యం

(మొదటి పేజీ తరువాయి)

శివప్రతాప్ శుక్లా ఉభయసభలను ఉద్దేశించి తెలుగులో ప్రసంగించారు. తొలుత గవర్నర్ తన ప్రసంగాన్ని తెలుగులో ప్రారంభించడంవిశేషం. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యమని గవర్నర్ పేర్కొన్నారు. ప్రస్తుతం దేశ జీడీపీకి తెలంగాణ 4.99 శాతం అందిస్తోందని తెలిపారు. ప్రపంచానికే దిక్సూచిగా తెలంగాణ నిలుస్తోందని అన్నారు. ఏడాది కాలంలో సంక్షేమ ఫలితాలు అందరికీ అందేలా తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని గవర్నర్ తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రాన్ని కోర్, ప్యూర్, రేర్‌గా విభజించామని, హైదరాబాద్‌లోని జీహెచ్ఎంసీని మూడు కార్పొరేషన్లుగా విభజించామని గవర్నర్ తెలిపారు. హిల్ట్ పాలసీ ద్వారా పరిశ్రమల భూముల బదలాయింపు చేపట్టామని గవర్నర్ తెలిపారు. ప్రజలకు రక్షణ, భద్రత కల్పించేందుకు నాలుగు కమిషనరేట్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. మూసీనది ప్రక్షాళనకు ప్రణాళికలు రచిస్తున్నామని, తొలి దశలో హిమాయత్‌సాగర్ నుంచి గాంధీసరోవర్ వరకు అభివృద్ధి చేపడతామని ఆయన చెప్పారు. మూసీలో మురుగు నీరు చేరకుండా 39 ఆర్‌ఓబిలను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. ఓఆర్ఆర్ మాదిరిగా రీజినల్ రింగ్ రోడ్ ఏర్పాటు చేయబోతున్నా మని గవర్నర్ తెలిపారు. పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలకు తరలించాలని నిర్ణయించామని గవర్నర్ తెలిపారు. ఆర్ఆర్ఆర్ చుట్టూ ఎమ్ఎస్ఎమ్ఈ పార్క్‌లు ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. తెలంగాణను గ్లోబల్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ ద్వారా 5 లక్షల 72 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని గవర్నర్ పేర్కొన్నారు. ఆర్ఆర్ఆర్, ఓఆర్ఆర్‌కు అనుబంధంగా రేడియల్ రోడ్లు నిర్మిస్తామని తెలిపారు. ఫ్యూచర్ సిటీ నుంచి బందర్ పోర్టు వరకు గ్రీన్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం చేపడతామని వివరించారు. బుల్లెట్ రైళ్లకు శంషాబాద్ కేంద్రంగా మారబోతోందన్నారు. వరంగల్, ఆదిలాబాద్‌లో కొత్త ఎయిర్‌పోర్టులు రాబోతున్నా యని గవర్నర్ వెల్లడించారు. ఇల్లులేని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని గవర్నర్ తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా 4లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. రైతు భరోసా కింద 9 రోజుల్లో రూ.9వేల కోట్లు అందించామని చెప్పారు. ఎస్‌హెచ్‌జీలకు రూ.లక్ష కోట్ల రుణాలు అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నా మన్నారు. అన్ని నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఈ రంగం 9.39లక్షల ఉద్యోగాలు కల్పిస్తోందని అన్నారు. గతేడాది వానాకాలంలో రైతుభరోసా కింద రూ.8,744 కోట్లు ఇచ్చాం. పంట రుణమాఫీ కోసం రూ.20,616 కోట్లు ఖర్చు చేశాం. సాగునీటి రంగానికి కూడా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది. కొత్తగా 15.12లక్షల రేషన్ కార్డులు ఇచ్చాం. 3.38 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్నాం. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ.9,222 కోట్లు ఆదా అయ్యాయి. ఎస్‌హెచ్‌జీలకు రూ.లక్ష కోట్ల రుణాలు అందించేందుకు చర్యలు చేపట్టాం. ఈగల్ ప్రత్యేక బృందం ద్వారా డ్రగ్స్‌సమస్యను నిర్మూలించేందుకు కృషి చేస్తున్నాం. టీజీపీఎస్సీ, ఇతర నియామక బోర్డులను సంస్కరించాం. రికార్డు సమయంలో 67,763 ఉద్యోగాలను భర్తీ చేశాం. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాం' అని గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

# సమావేశాల్లో ఎమ్మెల్యేలు హాజరు కావాల్సిందే..

**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 15 :** శాసనసభ సమావేశాలకు సభ్యులంతా తప్పనిసరిగా హాజరు కావాలని పార్టీ ఎమ్మెల్యేలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వివిధ అంశాలపై ఎమ్మెల్యేలు అవగాహన పెంచుకోవాలని, వారికి మంత్రులు సమయమివ్వాలని సూచించారు. తెలంగాణ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో సీఎల్పీ సమావేశమైంది. ఈ సందర్భంగా పలు అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేశారు. ప్రతిపక్షాలు లేవనెత్తే అంశాలపై సమాధానం ఇచ్చేందుకు పూర్తి సమాచారం దగ్గర ఉంచుకోవాలన్నారు. ఏదో ఒక సాకుతో సభ్యులు సభకు గైర్హాజరు కావొద్దన్నారు. సీఎల్పీకి పలువురు ఎమ్మెల్యేలు హాజరు కాకపోవడంపై సీఎం సీరియస్ అయ్యారు. సీఎల్పీకి రాలేనంత బిజీగా ఉన్నారా అని ప్రశ్నించారు. మీడియాతో చిట్‌చాట్‌లు చేయవద్దన్నారు. ప్రజా ప్రభుత్వంలో మూడోసారి బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నామని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ప్రాధాన్యం, భవిష్యత్ ప్రణాళికలకు సంబంధించి గవర్నర్ శివప్రతాప్ శుక్లా తన ప్రసంగంలో వివరించారని తెలిపారు. గవర్నర్ ప్రసంగం రాష్ట్ర ప్రభుత్వానికి రోడ్ మ్యాప్ లాంటిదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యాలపై చర్చించాల్సిన సమయం అయిపోయిందని అన్నారు. ప్రభుత్వ భవిష్యత్ ప్రణాళికలు, ప్రజలకు ఏం చేయబోతున్నామనే విషయంపై దృష్టి సారించాలని సూచించారు. సభలో మాట్లాడే అంశాలపై ప్రభుత్వ విప్‌ల మధ్య సమన్వయం ఉండాలని ఆదేశించారు. సభలో చర్చ పక్కదారి పట్టకుండా, సభా సమయం వృథా కాకుండా సమర్థవంతంగా నడిపేలా చూడాలని దిశానిర్దేశర చేశారు. కేసీఆర్ హయాంలో.. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై మాట్లాడటానికి తమకు సమయం ఇవ్వలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. సీఎల్పీ నేతగా ఉన్న మల్లు భట్టి విక్రమార్కకు, జానారెడ్డికి కూడా మైక్ ఇవ్వలేదని ఆగ్రహించారు. సెషన్ మొత్తం సస్పెండ్ చేసి ఎమ్మెల్యేగా ఉన్నన్ని రోజులు తనను సభకు రాకుండా చేశారని ధ్వజమెత్తారు. అసెంబ్లీ సమావేశాల సమయంలో హాజరు విషయంలో ఎమ్మెల్యేలు నిర్లక్ష్యం వహించొద్దని హుకుం జారీ చేశారు. మహిళా శాసన సభ్యులు హాజరుతో పాటు చర్చల్లో పాల్గొనాలని మార్గనిర్దేశర చేశారు. సభా చర్చల్లో మహిళా సభ్యుల భాగస్వామ్యం అవసరమని తెలిపారు. ఇది మన ప్రభుత్వం.. ఇప్పుడు మనం వేసుకునే రోడ్ మ్యాప్‌నే వచ్చే ఎన్నికలకు అజెండా అవుతుందని అన్నారు. వేసవి నేపథ్యంలో తాగునీటి సమస్యపై ఫోకస్ పెట్టాలని ఆదేశించారు. 99 రోజుల ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిందేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.అసెంబ్లీ కమిటీలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర రాష్ట్రాల్లో పర్యటించి పలు సమస్యలు, ఆయా ప్రభుత్వ విధానాలను అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు. రాజకీయాల్లో వ్యక్తిగత డ్యామేజీ ఉండదని.. ఆది వ్యవస్థ మొత్తాన్ని డ్యామేజ్ చేస్తోందని అన్నారు. వ్యవస్థను నిలబెట్టుకుంటేనే రాజకీయాల్లో మనుగడ ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీ, ప్రభుత్వ పరమైన లైన్‌లోనే అందరూ స్పందించాలని సూచించారు.

# యుద్ధం ఆగదు.. కాల్పులు విరమించం

(మొదటి పేజీ తరువాయి)

చర్చలు ఇరాన్ కోరుతున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాదనను ఇరాన్ విదేశాంగ మంత్రి తోసిపుచ్చారు, తక్షణ ఉద్రిక్తతను తగ్గించే అవకాశం లేదని ఇరాన్ ఆలోచనను సూచిస్తోంది.అదే సమయంలో, ఇజ్రాయెల్ దక్షిణ లెబనాన్‌పై కొత్త దాడులను ప్రారంభించింది, సరిహద్దులో ట్యాంకులు దళాలను మోహరించింది. లెబనాన్‌లో మరణాల సంఖ్య 850కి పెరిగింది, వీరిలో 100 మందికి పైగా చిన్నారులు ఉన్నారు. పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య, ప్రపంచ మార్కెట్లకు భరోసా ఇచ్చే ప్రయత్నంగా కనిపించే విధంగా, ఇరాన్‌తో యుద్ధం "రాబోయే కొన్ని వారాల్లో" ముగియాలని తాను ఆశిస్తున్నట్లు అమెరికా ఇంధన కార్యదర్శి క్రిస్ రైట్ అన్నారు.ఈ ప్రాంతం అంతటా వివాదం కూడా విస్తరించింది. యుఎస్ దౌత్య మిషన్ ఉన్న బాగ్దాద్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని రాకెట్లు డ్రోన్లు లక్ష్యంగా చేసుకున్నాయి -- బహ్రెయిన్, కువైట్, ఖతార్ సౌదీ అరేబియా డ్రోన్లు క్షిపణులను అడ్డగించాయని నివేదించాయి. పొరుగు దేశాలు తమ పౌరులపై దాడులను ప్రోత్సహిస్తున్నాయని ఇరాన్ ఆరోపించింది. అమెరికా దళాలకు ఆతిథ్యం ఇస్తున్న కొన్ని పొరుగు దేశాలు ఇరాన్‌పై దాడులను ప్రోత్సహిస్తున్నాయని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి ఆరోపించారు.ఇజ్రాయెల్ యునైటెడ్ స్టేట్స్ నిర్వహించిన ఉమ్మడి దాడుల్లో 200 మందికి పైగా పిల్లలతో సహా వందలాది మంది ఇరానియన్ పౌరులు మరణించారని అరాఘ్చి అన్నారు.కొన్ని పొరుగు దేశాలు తమ భూభాగాన్ని దాడులకు ఉపయోగించుకోవడానికి అనుమతించడం ద్వారా ఇరానియన్ల హత్యను కూడా ప్రోత్సహిస్తున్నాయని ఆయన ఆరోపించారు. తమ దేశాల వైఖరులను వెంటనే స్పష్టం చేయాలి" అని ఆయన జోడించారు. యుద్ధం ముగియాలి కాబట్టి శత్రువులు మళ్లీ అలాంటి దాడులకు ప్రయత్నించకూడదు, ప్రస్తుత సంఘర్షణ భవిష్యత్తులో తన ప్రత్యర్థులు ఇలాంటి దాడులకు ప్రయత్నించకుండా నిరోధించే విధంగా ముగియాలని అన్నారు.విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి మాట్లాడుతూ, కాల్పుల విరమణకు వ్యతిరేకంగా టెహ్రాన్ వైఖరి అంటే అది యుద్ధాన్ని కోరుకుంటున్నట్లు కాదు, కానీ వివాదం నిర్ణయాత్మకంగా ముగియాలని అన్నారు. "మేము కాల్పుల విరమణ కోరుకోవడం లేదని చెప్పడానికి కారణం మనం యుద్ధాన్ని కోరుకుంటున్నాం కాబట్టి కాదు, ఈసారి ఈ యుద్ధం మన శత్రువులు ఈ దాడులను పునరావృతం చేయాలని ఎప్పుడూ అనుకోని విధంగా ముగియాలి" అని అరఘ్చి అన్నారు.ఇరాన్ కొత్త సుప్రీం నాయకుడు మోజ్తాబా ఖమేనీ తన దివంగత తండ్రి నియమించిన అధికారులు కొత్త నియామకాలు అవసరం లేకుండా తమ పదవుల్లోనే ఉండాలని ఆదేశిస్తూ లిఖితపూర్వక ఉత్తర్వు జారీ చేశారు.నాయకత్వ మార్పు తర్వాత కొంతమంది అధికారులు వారి స్థితి గురించి వివరణ కోరిన తర్వాత ఈ ఉత్తర్వు వచ్చింది. "అమరవీరుడు నేరుగా నియమించిన సంస్థల కొంతమంది మేనేజర్లు అధికారుల నుండి విచారణల తరువాత, వారిలో ఎవరికీ ప్రస్తుతానికి నియామకాన్ని పునరుద్ధరించాల్సిన అవసరం లేదని నేను ఇందుమూలంగా ప్రకటిస్తున్నాను" అని సోమవారం విడుదల చేసిన డిక్రీ పేర్కొంది.ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి సోమవారం మాట్లాడుతూ, ఖూ ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో వందలాది మంది ఇరానియన్ పౌరులు మరణించారని, వీరిలో 200 మందికి పైగా చిన్నారులు ఉన్నారని, కొన్ని పొరుగు దేశాలు దాడులకు వీలు కల్పించాయని ఆరోపించారు.


# ఆరు గ్యారెంటీలపై అసెంబ్లీలో నిలదీస్తాం

(మొదటి పేజీ తరువాయి)

చట్టబద్ధత కల్పించలేదని విమర్శించారు. ఆనాడు గవర్నర్‌తో చట్టబద్ధత కల్పిస్తామని చెప్పించారని తెలిపారు. పంటల వేసే నాటికి కేసీఆర్ రైతు బంధు నిధులు వేసేవారని కేటీఆర్ గుర్తుచేశారు. రాహుల్ బంధు కాదు.. రైతుబంధు వేయాలని కోరారు. రైతులకు వెన్నుపోటు.. రాహుల్‌కు వెయ్యి కోట్లా అని నిలదీస్తామని అన్నారు. రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాల ఊసే లేదని.. రైతుబంధుకు దిక్కే లేదని విమర్శించారు.

వృద్ధులు పింఛన్లు, రైతులు, రైతు కూలీలు రైతు భరోసా కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. జాబ్ క్యాలెండర్‌లో ఉత్త క్యాలెండర్ తప్ప జాబ్‌లు కనిపించడం లేదని అన్నారు. ఇలా అన్ని వర్గాలను కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని అన్నారు. ఆరు గ్యారంటీలకు రేవంత్ సర్కార్ మంగళం పడిందని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను కాంగ్రెస్ మోసం చేసిందని అన్నారు. కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలపై అసెంబ్లీలో నిలదీస్తామని స్పష్టం చేశారు.

# నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం






**తొలి అక్షరం/హైదరాబాద్ ,మార్చి 15 :** ప్రజాకవి, తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారాన్ని కేంద్రం ప్రకటించింది. కోవిడ్-19 సమయంలో సమాజంలోని వేదన, భయం, మానవీయ కోణాలను వ్యక్తపరుస్తూ సిధారెడ్డి రచించిన 'అనిమేష' గ్రంథానికి గాను ఈ అవార్డు ప్రకటించినట్లు అకాడమీ తెలిపింది.ఈ నెల 31న ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో అవార్డును అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జగిత్యాలకు చెందిన కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం అధినేత గుండేటి రాజు, ప్రధాన అడ్మిన్ కవయిత్రి అయిత అనిత, మద్దెల సరోజన, లక్కరాజు శ్రీలక్ష్మి, ములస్తం లావణ్య, కటుకం కవిత, మాడిశెట్టి శ్రీనివాస్, ఓదెల గంగాధర్, డా. శ్యామ్ సుందర్, రుద్రాంగి కమల, రుద్ర మాణిక్యం తదితరులు హర్షం వెలిబుచ్చారు.

# ఎపిలో పదోతరగతి పరీక్షలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

చేరుకోవాలని విద్యా శాఖ అధికారులు సూచించడంతో గంట ముందుగానే విద్యార్దులు పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. విద్యార్దులను వారి తల్లి తండ్రులు,పాఠశాల ఉపాధ్యాయులు వెంట వచ్చి పరీక్ష కేంద్రాలకు తీసుకొచ్చారు. బస్సులో, ఆటోల్లో, బైక్ లు మీద తల్లి తండ్రులు, ప్రైవేటు స్కూళు యాజమాన్యాలు విద్యార్దులను పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్ష కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు హాల్ టికెట్స్ నెంబర్ ఆధారంగా రూం కేటాయింపు చూసుకున్నారు. అనంతరం అరగంట ముందు విద్యార్దులను పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించారు. విద్యార్దులు దగ్గర ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు ఉన్నాయా అనేది చెక్ చేసి పరిశీలించి లోపలికి పంపించారు. బాలురకు పురుషులు, బాలికలకు స్త్రీ సిబ్బంది చెక్ చేసి లోపలికి అనుమతించారు. రాష్ట్రంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. ఏప్రిల్ 1వ తేదీతో ఈ పరీక్షలు ముగియనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు ఈ పరీక్ష నిర్వహించనున్నారు. ప్రత్యేక పరిస్థితుల్లో 10 గంటల వరకు పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారు. ఈ పరీక్షలకు సంబంధించి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. విద్యార్థుల హాల్ టికెట్ చూపించి, ఆర్టీసీ బస్సుల్లో పరీక్షా కేంద్రాలకు ఉచితంగా చేరుకోవచ్చు. ఈ ఏడాది మొత్తం 6,40,916 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయనున్నారు.విద్యార్దులు వెంట వచ్చిన తల్లి తండ్రులు,ఉపాధ్యాయులు స్నేహితులు బెస్ట్ ఆఫ్ లక్ చెబుతూ వారికి ధైర్యం చెబుతూ శుభాకాంక్షలు తెలియజేసారు. పదో తరగతి పరీక్షలు సోమవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో ఈ పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. ఏ మాత్రం ఒత్తిడికి గురికావద్దు. ప్రశాంతంగా ఉండండి అంటూ విద్యార్థులకు ఆయన కీలక సూచన చేశారు. ఈ పరీక్షల్లో 100 శాతం మీ ప్రతిభను ప్రదర్శించే సమయం ఇదని విద్యార్థులకు మంత్రి సూచించారు. ప్రణాళికాబద్ధంగా పరీక్షలు రాయండంటూ వారికి ఆయన స్పష్టం చేశారు. విజయం మీదే. ఆల్ ది బెస్ట్ అంటూ వారికి మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు చెప్పారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతా వేదికగా 10వ తరగతి విద్యార్థులకు మంత్రి లోకేశ్ శుభాకాంక్షలు చెప్పారు.

# ఒక మనిషి త్యాగం ..ఒక జాతి గౌరవం

(మొదటి పేజీ తరువాయి)

ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ పాల్గొని ప్రసంగించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను 'ఉస్తాద్ భగత్ సింగ్' అని మంత్రి సంబోధించారు. 'ఒక మనిషి త్యాగం ఒక జాతి గౌరవం. ఒక మనిషి మరణం ఒక రాష్ట్రం' అని అమరజీవి త్యాగాన్ని స్మరించుకున్నారు. 'అమరజీవి... చిరంజీవి' అని పేర్కొన్నారు. ఈ విగ్రహానికి 'ఏపీ ఆత్మగౌరవం స్టాట్యూ ఆఫ్ సాక్ట్రి÷ల్గ÷స్' అనే పేరు పెట్టాలని కోరినట్లు లోకేశ్ తెలిపారు. యువగళం పాదయాత్రలో ఆర్యవైశ్య సోదరులను కలసి హామీ ఇచ్చానని.. 'అమరావతిలోనే పొట్టి శ్రీరాములు విగ్రహం పెడతామని చెప్పి.. చేసి చూపించాం' అని మంత్రి గుర్తుచేశారు. ఒక రోజు ఉపవాసం చేయాలంటే ఇబ్బంది పడతామని... కానీ తెలుగు ప్రజల కోసం, జాతి కోసం పొట్టి శ్రీరాములు దీక్ష చేశారన్నారు. ఈ చరిత్రను భావితరాలు గుర్తుపెట్టుకునే విధంగా ఇక్కడ విగ్రహం ఏర్పాటు చేశామని వెల్లడించారు. అనుకున్న సమయానికి విగ్రహం సిద్ధం చేశామని మంత్రి తెలిపారు. ఆర్యవైశ్య సోదరులను ఆదర్శంగా తీసుకోవాలని సీఎం క్యాబినెట్‌లో చెప్పానని లోకేశ్ పేర్కొన్నారు. దళితులకు ఆలయ ప్రవేశం కోసం అమరజీవి కృషి చేశారని తెలిపారు. ఆయన స్ఫూర్తితోనే యువగళం పాదయాత్ర చేశానని చెప్పుకొచ్చారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం మొదటి అడుగు ఆయనే వేశారన్నారు. పొట్టి శ్రీరాములు పేరుతో ఒక కాయిన్ రిలీజ్ చేయాలని కోరానని.. కేంద్రంతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

# తెలుగు జాతి కోసం ప్రాణ త్యాగం..అమరజీవి పొట్టి శ్రీరాములు

(మొదటి పేజీ తరువాయి)

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు మాధవ్ సహా పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం నాయకులు అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. పొట్టి శ్రీరాములు మన గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహానుభావుడని అన్నారు. స్వాతంత్ర్య సమర కాలంలో మహాత్మా గాంధీ 'నా వెంట 11 మంది ఉంటే దేశానికి స్వాతంత్ర్యం తీసుకురాగలను' అన్న మాటలను గుర్తుచేశారు. అలాంటి మహనీయుల త్యాగాల వల్లే మనకు స్వేచ్ఛ లభించిందని ఆయన తెలిపారు. తాను పొట్టి శ్రీరాములు గారిని ప్రత్యక్షంగా కలిసే అవకాశం పొందలేదని, అయితే వారి కుటుంబ సభ్యులను చూడటం ద్వారా వారి త్యాగాలను గుర్తు చేసుకునే అవకాశం లభించిందని పవన్ కళ్యాణ్ అన్నారు. అమరావతి నడిబొడ్డున పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేసినందుకు సీఎం చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమం నిర్వహణలో కీలకంగా వ్యవహరించిన మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# మార్చి 31 వరకు తెలంగాణ అసెంబ్లీ

(మొదటి పేజీ తరువాయి)

మార్చి 16 నుంచి మార్చి 31 వరకు సమావేశాలను నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. సోమవారం ఉదయం గవర్నర్ శివప్రతాప్ శుక్లా ప్రసంగంతో అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం అనంతరం స్పీకర్ సభను మంగళవారం వాయిదా వేశారు. అనంతరం స్పీకర్ ఛాంబర్‌లో బీఏసీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలనే దానిపై చర్చించారు. మార్చి 17, 18న గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదం తెలిపే తీర్మానంపై చర్చ జరగనుంది. ఈనెల 20న అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం బడ్జెను ప్రవేశపెట్టనుంది. ఆపై 23 నుంచి 26 వరకు బడ్జెట్‌పై చర్చలు జరపనున్నారు. మార్చి 31న ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ జరగనుంది. అలాగే ఉగాది, రంజాన్, శ్రీరామనవమికి అసెంబ్లీకి సెలవులు ప్రకటించనున్నారు. బీఏసీ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, విప్ బీర్ల ఐలయ్య హాజరయ్యారు. బీఆర్ఎస్ నుంచి హరీశ్ రావు, కేపీ వివేక్ హాజరవగా.. బీజేపీ నుంచి మహేశ్వర్ రెడ్డి, ఎంఐఎం నుంచి అక్బరుద్దీన్, సీపీఐ నుంచి కూనంనేని సాంబశివరావు సమావేశంలో పాల్గొన్నారు.

# జనాభా ప్రాతిపదికన బిసిలకు కేటాయింపులు

● డిప్యూటి సిఎం భట్టితో బిసి మంత్రుల భేటీ

**తొలి అక్షరం/హైదరాబాద్ ,మార్చి 15:** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఛాంబర్‌లో కాంగ్రెస్ బీసీ ఎమ్మెల్యేలు సోమవారం భేటీ అయ్యారు. ఈ సమావేశంలో మహేష్ గౌడ్, మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీలకు జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయింపులపై చర్చించారు. బీసీ ప్రైవేట్ బిల్‌పై కూడా చర్చ జరిగింది. తెలంగాణ బ్జడెట్ సమావేశాల నేపథ్యంలో సీఎల్పీ సోమవారం సమావేశం అయింది. సమావేశం సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతలకు దిశా నిర్దేశర చేశారు. అసెంబ్లీ సమావేశాలకు సభ్యులంతా తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు. ఏదో ఒక సాకు చెప్పి సభ్యులు గైర్హాజరు కావద్దని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు వివిధ అంశాలపై అవగాహన పెంచుకోవాలని చెప్పారు. సీఎల్పీకి పలువురు ఎమ్మెల్యేలు హాజరు కాకపోవడంపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియాతో చిట్‌చాట్‌లు చేయవద్దన్నారు.

## విధుల్లో చేరిన కొత్త సీఐ శంకరయ్య




**తొలి అక్షరం/మేడిపల్లి/ మార్చి 16 :** మేడిపల్లి పోలీస్ స్టేషన్ నూతన సిఐగా శంకరయ్య బాధ్యతలు స్వీకరించారు. మొన్నటి వరకు ఇక్కడ సిఐ గా ఉన్న గోవిందరెడ్డి ఇటీవల జరిగిన బదిలీల్లో హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి వెళ్లారు. ఆయన స్థానంలో శంకరయ్యను మేడిపల్లి సిఐగా బదిలీ చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం పోలీస్ స్టేషన్కు వచ్చిన శంకరయ్య విధుల్లో చేరి బాధ్యతలు స్వీకరించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 16:**వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సూరిపల్లి గ్రామపంచాయతీ రాంపూర్ తండా కాంగ్రెస్ పార్టీ నాయకుడు బానోత్ పూలమ్మ -వెంకన్న ల కుమారుడు సురేష్ -మౌనిక ల రీసెప్షన్ కీ హాజరై నూతనవదువరులను ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి వెంకట్ నాయక్లు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 16:**వరంగల్ జిల్లా నెక్కొండ మండలం టేకులకుంట తండా గ్రామ వాస్తవ్యులు భూక్యా కమలమ్మ -లచ్చనాయక్ లకుమారుడు అరవింద్ -రేష్మ మాధురి ల రీసెప్షన్ కీ హాజరై నూతనవదువరులను ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, కొమురవెల్లి సతీష్ బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జెవివి మాజీ నాయకులు మోరంపూడి సత్యనారాయణ మృతి



**తొలి అక్షరం/ఖమ్మం మార్చి 16 :** ఉమ్మడి ఖమ్మం జిల్లా జన విజ్ఞాన వేదిక మాజీ ప్రధాన కార్యదర్శి మోరంపూడి సత్యనారా యణ సోమవారం మృతి చెందారు.. ఆయన మృతికి జెవివి జిల్లా కమిటీ ప్రగాఢ సంతాపం తెలిపింది. వారి కుటుంబానికి సానుభూతిని తెలిపింది. సత్యనారాయణ జన విజ్ఞాన వేదిక పర్యావరణం, వ్యవసాయ వ్యవసాయం సబ్ కమిటీ కన్వీనర్ గా నూతన వ్యవసాయ పద్ధతులను ప్రచారం చేయడంతో పాటు తన సొంత వ్యవసాయ క్షేత్రంలో నూతన వంగడాలు నూతన పద్ధతులను అమలు చేసేవారు. అలాగే బిటి పత్తి విత్తనాలను వ్యవసాయ శాస్త్రవేత్త ప్రొఫెసర్ వేణుగోపాలరావు సహకారంతో తయారు చేయించి కేజీ కేవలం 100 రూపాయలకే మన జిల్లా రైతులకు అందజేశారు. 1990 నుండి నిర్వహించబడిన అక్షరాస్యత ఉద్యమంలో జోనల్ కోఆర్డినేటర్ గాను, రిసోర్స్ పర్సన్ గాను బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి వేలాది మందిని అక్షరాసులుగా చేయడంలో తన వంతు పాత్రను పోషించారు. తల్లాడ ,కల్లూరు ప్రాంతాల్లో ఐక్య ఉపాధ్యాయ ఉద్యమ ప్రారం భకులలో ఆయన ఒకరు. గణిత ఉపాధ్యాయుడుగా, ప్రధానో పాధ్యాయుడిగా, ఎంఈఓ గా తన బాధ్యతలను అత్యంత క్రమశి క్షణతో బాధ్యతాయుతంగా నిర్వహించారు. ఉద్యోగ విరమణ సామాజిక మార్పుకు రాజకీయ రంగంలో కూడా తన వంతు కృషి చేశారు. వారి లేని లోటు జన విజ్ఞాన వేదిక్కు భర్తీ చేయలేనిదని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు అలవాల నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.మోహన్, కే రామారావు పేర్కొన్నారు. ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేసారు. మోరంపూడి మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

## జీ తెలుగు 'మేఘసందేశం' సీరియల్లో నారద మహర్షిగా మెరిసిన వడ్ల రమేష్



**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి16:** ప్రముఖ రంగస్థల నటులు మరియు శ్రీ కళాజ్యోతి సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు వడ్ల రమేష్ (రమేష్ విశ్వకర్మ) బుల్లితెరపై తన ప్రతిభను చాటుకున్నారు. ప్రముఖ ఎంటర్టైన్మెంట్ ఛానల్ 'జీ తెలుగు'లో ప్రసారమయ్యే 'మేఘసందేశం' డైలీ సీరియల్లో ఆయన నారద మహర్షి పాత్రలో నటించారు. ఈ రోజు ప్రసారమయ్యే ఎపిసోడ్లో ఒక ముఖ్యమైన సన్నివేశంలో ఆయన నారదునిగా కనిపించనున్నారు. ఇప్పటికే పద్య నాటకాల్లో దుర్యోధన, రావణ, భస్మాసుర వంటి వైవిధ్యమైన పాత్రలు పోషించి గుర్తింపు పొందిన రమేష్, ఇప్పుడు బుల్లితెరపై నారద పాత్రలో కనిపించడం పట్ల కళాకారులు మరియు మిత్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. "సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఇలాంటి మంచి సీరియల్స్లో నటించే అవకాశం రావడం చాలా సంతోషంగా ఉంది. కళాకారులను ప్రోత్సహిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు" అని తెలిపారు.

## వంతడపుల బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు: ఉప్పలయ్య మరణం అత్యంత బాధాకరం - రెడ్యానాయక్

- 8వ వార్డు సభ్యుడు మిడతపెల్లి ఉప్పలయ్య అకాల మరణంపై రెడ్యానాయక్ తీవ్ర దిగ్భ్రాంతి
- గ్రామంలో పార్టీని ఉరుకులు పెట్టించిన నాయకుడు - నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే
- కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, పార్టీ అండగా ఉంటుందని భరోసా



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మార్చి 16:** నరసింహులపేటలోని వంతడ పుల గ్రామ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుడు, ప్రస్తుత 8వ వార్డు సభ్యుడు మిడతపెల్లి ఉప్పలయ్య అకాల మరణం పార్టీకి తీరని లోటు అని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డి.ఎస్. రెడ్యానాయక్ అన్నారు. ఉప్పలయ్య మరణవార్త తెలిసిన వెంటనే ఆయన గ్రామానికి చేరుకుని పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రెడ్యానాయక్ మాట్లాడుతూ.. "ఉప్పలయ్య మరణం నన్ను తీవ్రంగా కలిచివేసింది. పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తూ, తన వంతు చురుకుదనంతో గ్రామంలో పార్టీని ఉరుకులు పరుగులు పెట్టించిన నాయకుడు ఆయన. ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉంటూ వార్డు సమస్యల పరిష్కారం కోసం శ్రమించే వ్యక్తిని కోల్పోవడం బాధాకరం" అని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీకి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉగ్గాంపల్లి సర్పంచ్ ఎండి అయూబ్ పాషా, వంతడపుల గ్రామ మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, ప్రస్తుత సర్పంచ్ మాలోత్ బాల్య నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బద్ర నాయక్, నాయకులు పోలోజు శ్రీనివాస్ చారి, సంజీవరెడ్డి, వెంకటేశ్వర్లు, ముండ్ల ఉపేందర్, సాయి, భీష్మ చారి, శ్రీను, వెంకటేష్, పార్టీ కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొని ఉప్పలయ్యకు నివాళులు అర్పించారు.

## వంతడుపులలో విషాదం: తన వార్డు సభ్యుడు ఉప్పలయ్య పాడె మోసి కన్నీటి వీడ్కోలు పలికిన సర్పంచ్ బాలు నాయక్!

- నరసింహులపేట మండల కేంద్రంలో వంతడుపుల గ్రామంలో అశ్రు నయనాల మధ్య ముగిసిన అంతిమయాత్ర
- ప్రజల కష్టసుఖాల్లో తోడుండే నిజమైన నాయకుడిని కోల్పోయామంటూ గ్రామస్థుల ఆవేదన
- అకాల మరణంతో వంతడుపుల 8వ వార్డులో నిశబ్దమైన శోక సముద్రం



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మార్చి 16:** నరసింహులపేట మండల కేంద్రం పరిధిలోని వంతడుపుల గ్రామంలో తీరని విషాదం నెలకొంది. గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న 8వ వార్డు సభ్యుడు ఉప్పలయ్య అకాల మరణం స్థానిక ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆయన మరణవార్త విన్న వెంటనే వంతడుపుల గ్రామంతో పాటు మండల కేంద్రంలోని ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వంతడుపుల గ్రామ సర్పంచ్ బాలు నాయక్ తన వార్డు సభ్యుడైన ఉప్పలయ్య పట్ల ఉన్న అపారమైన అనుబంధాన్ని చాటుకున్నారు. అంత్యక్రియల సందర్భంగా స్వయంగా పాడె మోసి, కన్నీటి పర్యంతమవుతూ ఉప్పలయ్యకు ఘనంగా నివాళులర్పించారు. ఒక సర్పంచ్ స్థాయి వ్యక్తి తన తోటి ప్రతినిధి కోసం పాడె మోయడం అక్కడి ప్రజలను తీవ్ర భావోద్వేగానికి గురిచేసింది. ఈ సందర్భంగా సర్పంచ్ బాలు నాయక్ మాట్లాడుతూ, ఉప్పలయ్య వంతడుపుల గ్రామంలోని ప్రతి ఇంటికీ సుపరిచితుడని కొనియాడారు. "8వ వార్డు అభివృద్ధి కోసం ఆయన పడిన తపన మరువలేనిది. ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం తపించే నిబద్ధత గల నాయకుడు ఆయన. ఉప్పలయ్య మరణం వంతడుపుల గ్రామానికి మరియు మండల కేంద్రానికి తీరని లోటు" అని ఆవేదన వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు యాకుబ్, రాంబాబు, సునీల్, చిట్టిబాబు పాల్గొని ఉప్పలయ్యకు అశ్రునయనాలతో నివాళులర్పించారు. ఆయనతో కలిసి తాము చేసిన అభివృద్ధి పనులను, పంచుకున్న జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. వంతడుపుల గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొని తమ ప్రియతమ నాయకుడికి చివరి వీడ్కోలు పలికారు. ప్రజల గుండెల్లో ఉప్పలయ్య చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని వారు నినదించారు.

## మాంటిస్సోరి హైస్కూల్లో విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

- పాఠశాల ప్రిన్సిపల్ కొత్త మధుకర్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 16:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని మాంటిస్సోరి హై స్కూల్లో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు సెల్ఫ్ గవర్నమెంట్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ కొత్త మధుకర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒక రోజు పాటు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు కార్యాలయ సిబ్బంది పాత్రలను స్వయంగా నిర్వహిస్తూ పాఠశాల వ్యవహారాలను నిర్వహించారు. తరగతులను బోధించడం, పాఠశాలలో క్రమశిక్షణను పాటింపజేయడం, పాఠశాల నిర్వహణలో భాగస్వామ్యం కావడం వంటి బాధ్యతలను చేపట్టి విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కొత్త మధుకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వం, బాధ్యతాభావం, సమన్వయం వంటి గుణాలను పెంపొందించేందుకు స్వయం పరిపాలన దినోత్సవం వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పాఠశాల కరస్పాండెంట్ తాటిపర్తి అంజన్ రెడ్డి,మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే మంచి నాయకులుగా ఎదగాలంటే చదువుతో పాటు బాధ్యతలను నిర్వహించే సామర్థ్యాన్ని కూడా పెంపొందించుకోవాలని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ మరియు నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ డాక్టర్ ఆర్. ఆనంద రావు, డీఈఓ బి. మన్విక్, ఎంఈఓ జె. హర్షవర్ధన్, ప్రిన్సిపాల్ జీ. ఆదిత్యతో పాటు ఉపాధ్యాయులు సహస్ర, శంశీర్, గౌతమ్, సిదీప్, ఈశ్వర్, విహాన్ ఆదిత్య, జహనవి, సౌమ్య, శైవల్ రెడ్డి, శైలేష్ రెడ్డి, రాంచరణ్ తదితరులు పాల్గొని విద్యార్థులకు పాఠాలు బోధించి ఆనందం వ్యక్తం చేశారు.

## వ్యవసాయ సాంకేతిక సంస్థ (ఆత్మ) సహకారంతో వరి ప్రాధాన్యత రకాల ప్రోత్సాహం

- మండల వ్యవసాయ అధికారి నాగరాజు, శాస్త్రవేత్త గోన్య నాయక్, సర్పంచ్ చాగంటి మమత.






**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 16:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని తోపనపల్లి రైతు వేదికలో వ్యవసాయ శాఖ - నెక్కొండ ఆధ్వర్యంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ ) వారి సహకారంతో వరిలో ప్రాధాన్య రకాల ప్రోత్సాహకం మరియు వరిలో స్వల్ప ,మధ్యస్త ,దీర్ఘకాలిక రకాల గురించి చర్చించడం జరిగింది .అదేవిధంగా రైతులకు కావలసిన విత్తనాన్ని స్వంతంగా ఏవిధంగా తయారుచేసుకోవాలి దానికి కావలసిన జాగ్రత్తలను వివరించడం జరిగింది హెచ్డీ పత్తి సాగు యొక్క ప్రతికూల ప్రభావాలు ,భూసార పరీక్షల ఆధారంగా రసాయన ఎరువుల వాడకం ,సమీకృత వ్యవసాయం మంచి వ్యవసాయ పద్దతుల అవలంబన ,నూనె పంటల సాగుకు ప్రోత్సాహకం మరియు జీవ నియంత్రణ కారకాలైన ట్రైకోడెర్మా విరిడి ,సుడోమోనాస్ ,భాస్వరాన్ని కరిగించు బాక్టీరియా &వేపనూనె మొదలగు వాటి ఉపయోగాల గురించి వివరించడం జరిగింది .ఈ కార్యక్రంలో మండల వ్యవసాధికారి నాగరాజు ,శాస్త్రవేత్త గోన్యా నాయక్ ,సర్పంచ్ చాగంటి మమత ,ఏఈఓ లు ,రైతులు బొప్పిడి కిషన్ రెడ్డి ,వీర రెడ్డి ,సూరయ్య ,సొల్లేటి రవి వివిధ గ్రామాల రైతులు పాల్గొనడం జరిగింది.

## సాయిరెడ్డి పల్లి సీసీ రోడ్డు శంకుస్థాపన చేసిన టీపీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ హరీష్ రెడ్డి

**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 16:**వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సాయిరెడ్డి పల్లి గ్రామం లో ఈ జి స్ నిధుల నుండి 5లక్షలు రూపాయలతో సి సి రోడ్డు పెద్దిరెడ్డి ఇంటి నుండి శ్యామల కృష్ణ రెడ్డి ఇంటి వరకు రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంనికి ముఖ్య అతిధిలుగా విచ్చేసిననర్సంపేట నియోజకవర్గ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్,లావుడ్యా తిరుమల్ సాయిరెడ్డి పల్లి సర్పంచ్ బండారుపల్లి వినయకుమారి -శ్రీనివాస్ రావు,మాజీ పిఏసిఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి సాయిరెడ్డి పల్లి గ్రామ అధ్యక్షులు బిచ్చ నాయక్ సీనియర్ నాయకులు మెడిద సంజీవ రెడ్డి, ఉపసర్పంచ్ పెండ్లి రవి,పాలకవర్గ సభ్యులు గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99లో భాగంగా పిట్ట కాల్ బోడ్ తండా గ్రామ సర్పంచ్ బాలావత్ సూర్య



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 16:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని పిట్టకల్ బోడ్ తండా గ్రామపంచాయతీ పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా గ్రామ అభివృద్ధిలో పాటు పడుతున్న గ్రామ సిబ్బందికి వారి యొక్క సేవలను కొనియాడుతూ సర్పంచ్ బాదావత్ సూర్య ఆధ్వర్యంలో సిబ్బందిని శాలువాతో సత్కరించి సన్మానించడం జరిగింది. పిట్టకల్ బోడ్ తండా సర్పంచ్ బాదావత్ సూర్య ఉప సర్పంచ్ రాము తదితరులు పాల్గొన్నారు

## గ్రామపంచాయతీ సిబ్బందిని సన్మానించిన బంజరపల్లి సర్పంచ్ భూక్య రమేష్ రాథోడ్



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 16:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా బంజరుపల్లి గ్రామం సర్పంచ్ రమేష్ ఆధ్వర్యంలో గ్రామ సిబ్బందిని శాలువాతో సత్కరించడం జరిగింది.. అదేవిధంగా వారి సేవలను కొనియాడుతూ సర్పంచ్ రమేష్ రాథోడ్ వారి పేరు మీదగా ఇన్సూరెన్ల్సను చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. గ్రామ సిబ్బంది సుమన్, శివ,మరియు నవీన్ ను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో భాగంగా పంచాయతీ సెక్రెటరీ రాజశేఖర్, మరియు వార్డ్ మెంబర్లు మహేశ్వరి మరియు మౌనిక పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం





**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 16:** మండలంలోని వెల్లంకి గ్రామంలో ఇండియన్ ఆయిల్ కంపెనీ వారి సౌత్ ఈస్టన్ ప్రాంత పైపులైన్ లెవెల్ థర్డ్ లో భాగంగా ఎమర్జెన్సీ మాక్ డ్రిల్ నిర్వహించారు.అకస్మాత్తుగా పైప్ లైన్ నుంచి గ్యాస్ లీక్ అయి,అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి,ఎలాంటి నివారణ చర్యలు తీసుకోవాలని రైతులకు,స్థానికులకు అవగాహన కల్పించడం జరిగింది. ప్రతి సంవత్సరం ఈ యొక్క అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని డిస్టిక్ ఫైర్ ఆఫీసర్ మధుసూదన్ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ మధుసూదన్ రెడ్డి,లీడింగ్ ఫైర్ ఫైటర్ ఆర్.బీకూ,డ్రైవర్ ఆపరేటర్ ఎన్.కాశీరాం,ఫైర్ ఫైటర్స్ ఏ.కృష్ణ, సిహెచ్.మధు,ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సిబ్బంది,మరియు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగ మత సామరాస్యనికి ప్రతీక

- భినత్వంలో ఏకత్వం -సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి





**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 16:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో జామా మసీదు ఉస్మానియా రంజాన్ మాసం సందర్బంగా సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ ముస్లింలకు అత్యంత పవిత్రమైనది.రంజాన్ ఈ మాసానికి ఉన్న కొన్ని ముఖ్యమైన విశిష్టతలు ఇస్లాం మత గ్రంథమైన 'ఖురాన్' ఈ మాసంలోనే మొట్టమొదటిసారిగా మహమ్మద్ ప్రవక్తకు దైవదూత జిబ్రయిల్ ద్వారా అల్లాహ్ నుంచి అందించబడింది సూర్యోదయానికి ముందే భోజనం చేసి,సూర్యాస్తమయం వరకు నీరు కూడా ముట్టకుండా కఠిన ఉపవాసం ఉంటారు దీనివల్ల ఆకలి బాధలు తెలుస్తాయని మనిషిలో క్రమశిక్షణ పెరుగుతుందని అన్నారు ముస్లింలు తమ సంపాదనలో కొంత భాగాన్ని పేదలకు దానం (జకాత్) చేయడం వల్ల పుణ్యం లభిస్తుందని ముస్లింల నమ్మకంగా భావిస్తారని ఐదు పూటల నమాజ్ తో పాటు, రాత్రి వేళల్లో 'తరావీ' అనే ప్రత్యేక ప్రార్ధనలు చేస్తారు ఈ నెలలోని చివరి పది రోజుల్లో ఒక రాత్రి 'లైలతుల్ ఖద్ర్' (పుణ్యాల రాత్రి) వస్తుందని ఈ రాత్రి చేసే ప్రార్థన వెయ్యి నెలల ప్రార్థనతో సమానమని ఐక్యత మరియు సహనం కోపం,అసూయ వంటి దుర్గుణాలను వీడి, అందరితో కలిసిమెలిసి ఉండటం ఓర్పును ప్రదర్శించడం ఈ మాసం యొక్క ప్రత్యేకత అని అన్నారు ఈ కార్యక్రమం లో మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ తహసీల్దార్ వేముల రాజ్ కుమార్ ఏ స్ ఐ రవి మజీద్ కమిటీ అధ్యక్షులు మహ్మద్ మహబూబ్ అలీ ఉప సర్పంచ్ సింగం శ్రావణి -ప్రశాంత్ పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్ రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి కోర్టు ఏ జి పి బండి శివ రిటర్డ్ కరెంట్ ఏ ఈ చల్లా రగోత్తం రెడ్డి మాజీ సోసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్స్ రావుల మహిపాల్ రెడ్డి బొమ్మెరాబోయిన రమేష్ మహ్మద్ ఖలీల్ దొడ్డ విజయ్వార్డ్ సభ్యులు మహ్మద్ అమిర్ ముద్రబోయిన శ్రీకాంత్ డి విజేందర్ యాట శ్రావణి మౌటం మౌనిక కృష్ణ రాజు చల్లా విష్ణు రెడ్డి మైనారిటీ కాంగ్రెస్ నాయకులు షైక్ షబ్బీర్ మహ్మద్ అన్వర్ మహ్మద్ ఆఫ్జల్ షైక్ షమేమ్ మహ్మద్ ఖాన్ సాబ్ ఎస్.కె యాకుబ్ పాషా అహ్మద్ అమీద్ సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి గుంటుపల్లి ప్రభాకర్ రావు వజ్రాల వెంకటరెడ్డి శేఖర్ రెడ్డి మువ్వా వెంకటేష్ రెడ్డి బత్తుల సుబ్బారెడ్డి రావుల భాస్కర్ రెడ్డి వనం యాకంతం తాళ్లపెల్లి భాస్కర్ గౌడ్ పొట్లపెల్లి విరస్వామి బాల్నే ప్రశాంత్ బానోత్ శ్రీకాంత్ బంజర్ పల్లి సర్పంచ్ భూక్యా రమేష్ రాథోడ్ లావుడ్యా వాగ్య నాయక్ తండా సర్పంచ్ భూక్యా బాజు -మీట్టు నాయక్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీఎస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్‌లో "టెక్ స్ప్రింగ్ ఫెస్ట్ 2026" ఘనంగా ముగింపు







**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** ఎస్వీఎస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్‌లో మూడు రోజుల పాటు నిర్వహించిన "టెక్ స్ప్రింగ్ ఫెస్ట్ 2026" వేడుకలు ఎంతో ఉత్సాహభరితంగా నిర్వహించబడి విజయవంతంగా ముగిశాయి.ఈ మూడు రోజుల ఉత్సవంలో మొత్తం 2592మంది విద్యార్థిని విద్యార్థులు 56 సాంకేతిక,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ఫెస్ట్ ముగింపు సందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. బోనపల్లి ప్రతీక్,ఎమ్.డి., ప్రతిమ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ హాజరై ప్రథమ ద్వితీయ విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన చైర్మన్ డా. ఈ. తిరుమల రావు మాట్లాడుతూ, మూడు రోజుల పాటు విద్యార్థులు చూపిన ప్రతిభ, సృజనాత్మకత,క్రమశిక్షణను అభినందించారు.ఇలాంటి సాంకేతిక ఉత్సవాలు విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.అదేవిధంగా వైస్ చైర్‌పర్సన్ ఎర్రబెల్లి సువర్ణ,డా. హర్షిణి ఎర్రబెల్లి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా విజేతలు, రన్నర్‌అప్‌లతో పాటు పాల్గొన్న ప్రతి విద్యార్థిని కూడా ప్రత్యేకంగా అభినందిస్తూ, వారి ఉత్సాహం మరియు పాల్గొనడం ఎంతో ప్రశంసనీయమని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను మరింతగా అభివృద్ధి చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యాపకులు,విద్యార్థులు,నిర్వాహక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌ల ఏకగ్రీవ తీర్మానం నర్సింహులపేట మండల ఫోరం పగ్గాలు బాబురావుకే..

- డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచందర్ నాయక్ మార్గదర్శకత్వంలో నిర్ణయం
- సర్పంచ్‌ల ఏకగ్రీవ మద్దతుతో మండల ఫోరం అధ్యక్షుడిగా గుగులోతు బాబురావు ఎంపిక



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మార్చి 16:** నర్సింహులపేటమండలంలోని సర్పంచ్‌లు ఐక్యంగా తీసుకున్న నిర్ణయంతో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్ష పదవికి నరసింహపురం బంజర సర్పంచ్ గుగులోతు బాబురావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల సర్పంచ్‌లు ప్రత్యేకంగా సమావేశమై మండల స్థాయి నాయకత్వంపై చర్చించారు.ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచందర్ నాయక్ ఆదేశాల మేరకు సర్పంచ్‌ల మధ్య ఏకాభిప్రాయం ఏర్పడి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా బాబురావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సర్పంచ్‌లు ప్రకటించారు.ఈ నిర్ణయం మండల అభివృద్ధికి దోహదపడేలా ఉంటుందని, గ్రామాల సమస్యలను సమిష్టిగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ఫోరం బలంగా పనిచేస్తుందని సర్పంచ్‌లు తెలిపారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ సర్పంచ్‌ల ఐక్యతతో బాబురావు ఎన్నిక కావడం సంతోషకరమని అన్నారు.కొత్తగా బాధ్యతలు చేపట్టిన గుగులోతు బాబురావు మాట్లాడుతూ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని, సర్పంచ్‌ల మధ్య సమన్వయంతో ప్రజాసేవను ముందుకు తీసుకెళ్తానని తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సర్పంచ్ సోనియా నరేష్ నాయక్



**తొలి అక్షరం/కొడకండ్ల మార్చి 16 :** పాలకుర్తి నియోజకవర్గం, కొడకండ్ల మండలం, మైదం చెరువు తండా గ్రామంలో సోమవారం నాడు వివాహ వేడుక అత్యంత వైభవంగా జరిగింది. గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధరావత్ మల్లేష్ సోదరుడు ధరావత్ రమేష్ నాయక్ – రజిత దంపతుల ప్రథమ కుమారుడు రాజేష్ రాజేశ్వరీ ల వివాహ వేడుకకు ముఖ్య అతిథులుగా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరయ్యారు.పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, మరియు ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం మైదం చెరువు తండా గ్రామ సర్పంచ్ ధరావత్ సోనియా నరేష్ నాయక్ ఈ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూపార్టీ శ్రేణులు మరియు గ్రామస్తుల శుభకార్యాల్లో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందని, నూతన జంట నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాల్ రామ్ నాయక్, వార్డు సభ్యులు జ్యోతి రమేష్ నాయక్, శాంతి బాసు నాయక్ లతో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు సరియా నాయక్, రాయుడు నాయక్, భాస్కర్ నాయక్, పోలీస్ శాఖ అధికారి రాజా నాయక్, మరియు గ్రామ యువ నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రామన్నపేట ప్రభుత్వాసుపత్రిని 100 పడకల స్థాయికి పెంచాలి: గాజుల ఆంజనేయులు



**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 16:** తెలంగాణకల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులురామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి 100 పడకలకు పెంచి 40 కోట్ల బడ్జెట్ అసెంబ్లీ సమావేశంలో విడుదల చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక నిరాహార దీక్షకు పూనుకున్న మండల కమిటీ సభ్యులను పూలమాలలు వేసి వారి దీక్షకు మద్దతుగా ఒకరోజు సంఘీభావం లో పాల్గొంటూ ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యుడు గాజుల ఆంజనేయులు జిల్లా ఉపాధ్యక్షుడు భావనల పెండ్లి బాలరాజు మాట్లాడుతూ ప్రతిరోజు రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి 400 మంది ఒపి ద్వారా వైద్యం కోసం వచ్చేవారు 30 పడకల ఆసుపత్రి ఉండడం వలన వారికి వైద్యము అందుట లేదు ప్రతి విషయాన్నికి నల్లగొండకు హైదరాబాదుకు రాస్తున్నారు కావున ప్రభుత్వం ఆలోచించి బడ్జెట్లో 40 కోట్లు కేటాయించి ఆస్పత్రిని 100 పడకలుగా పెంచాలని డాక్టర్లను నియమించాలని నిరాహార దీక్ష చేస్తున్న సిపిఎం మండల కమిటీ సభ్యులకు మద్దతు తెలుపుతూ కల్లుగీత కార్మిక సంఘం పూర్తిగా దీక్షలు విజయవంతం కావాలని కోరుకుంటున్నాము ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు కునూరు మల్లేశం కోశాధికారి మునుకుంట్ల లెనిన్ పల్లె సత్యం తోర్పునూరిశ్రీనివాస్ గుండాల ప్రసాద్ కునూరు గణేష్అంతటి సత్తయ్య బావండ్లపల్లి సత్యం అంతటి నరసింహ తాళ్లపల్లి జితేందర్ గుడిసె మల్లేశం గంగాదేవి ఆంజనేయులు పాల్గొన్నారు

# రంజాన్ ఆధ్యాత్మిక తపస్సు 26వ రోజుకు..

# ఉపవాసాల విశిష్టతను వివరించిన తన్వీర్ ఫాతిమా

**భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న ముస్లిం సోదరుల పవిత్ర ఉపవాస దీక్షలు**

**సహరీ నుంచి ఇఫ్తార్ వరకు నియమ నిష్ఠలతో సాగుతున్న ఆధ్యాత్మిక సాధన**

**దానధర్మాలు, జకాత్‌తో పేదలకు చేయూత**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మార్చి 16:** పవిత్రత, క్రమశిక్షణ, ఆత్మపరిశుద్ధికి ప్రతీకగా నిలిచే రంజాన్ మాసం చివరి దశలోకి అడుగుపెట్టింది. ముస్లిం సోదరులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఆచరిస్తున్న ఉపవాస దీక్షలు నేటితో 26వ రోజుకు చేరుకోవడంతో మసీదులు, ఇళ్లలో ఆధ్యాత్మిక వాతావరణం మరింత ఉట్టిపడుతోంది. రంజాన్ ప్రారంభమైన నాటి నుంచి ప్రతి రోజు నియమ నిష్ఠలతో ఉపవాసం ఆచరిస్తూ భగవంతుని స్మరణలో ముస్లిం సమాజం నిమగ్నమై ఉంది.ప్రతిరోజూ సూర్యోదయానికి ముందే 'సహరీ' ఆహారం స్వీకరించి, సాయంత్రం సూర్యాస్తమయం వరకు నీటి చుక్క కూడా తాగకుండా ఉపవాసం కొనసాగించడం ఈ పవిత్ర మాసం ప్రత్యేకత. రోజంతా ఉపవాసం పాటించిన అనంతరం సాయంత్రం 'ఇఫ్తార్' విందులతో ఉపవాసాన్ని విరమిస్తూ ప్రార్థనలు నిర్వహించడం ద్వారా ఆధ్యాత్మిక అనుభూతిని పొందుతున్నారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు కలిసి ఇఫ్తార్ విందులు నిర్వహించడం ద్వారా సోదరభావం మరింత బలపడుతోంది.రాత్రివేళల్లో మసీదుల్లో నిర్వహించే 'తరావీహ్' నమాజులతో భక్తి వాతావరణం మరింత పెరుగుతోంది. ఖురాన్ పఠనాలు, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తూ ముస్లిం సోదరులు భగవంతుని కృప కోసం ప్రార్థిస్తున్నారు. ఇదే సమయంలో సమాజంలో ఉన్న పేదలను ఆదుకోవడంలో కూడా ముస్లిం సమాజం ముందంజలో నిలుస్తోంది. తమ సంపాదనలో కొంత భాగాన్ని 'జకాత్' మరియు 'ఫిత్రా' రూపంలో నిరుపేదలకు అందిస్తూ మానవతా విలువలను చాటుతున్నారు.ఈ సందర్భంగా ముస్లిం సమాజానికి చెందిన తన్వీర్ ఫాతిమా మాట్లాడుతూ రంజాన్ మాస ప్రాముఖ్యతను వివరించారు. "ఇప్పటికే ఉపవాసాలు 26వ రోజుకు చేరుకోవడం ఎంతో ఆనందకరమైన విషయం. ఈ ఉపవాసాలు మనిషిలో సహనం, క్రమశిక్షణ, ఆత్మపరిశుద్ధి వంటి గొప్ప విలువలను పెంపొందిస్తాయి. ఉపవాసం అంటే కేవలం ఆహారం మానేయడం మాత్రమే కాదు, మన ఆలోచనలు, మాటలు, ప్రవర్తన కూడా పవిత్రంగా ఉండేలా చూసుకోవడం ఎంతో ముఖ్యమైనది" అని ఆమె తెలిపారు.ఆకలి బాధను అనుభవించినప్పుడే పేదల కష్టాలు అర్థమవుతాయని, అందుకే రంజాన్ మాసంలో పేదలకు సహాయం చేయడం అత్యంత పుణ్యకార్యంగా భావిస్తారని ఆమె పేర్కొన్నారు. సమాజంలో పరస్పర ప్రేమ, సహకారం, సోదరభావం పెంపొందించడంలో రంజాన్ మాసం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.రంజాన్ మాసం ముగింపు దశకు చేరుకుంటున్న నేపథ్యంలో ముస్లిం సోదరులు మరింత భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేస్తూ పవిత్ర ఉపవాసాలను కొనసాగిస్తున్నారు. ఈ పవిత్ర కాలం మనిషిలోని మానవతా విలువలను మేల్కొలిపే ఆధ్యాత్మిక సాధనగా నిలుస్తుందని తన్వీర్ ఫాతిమా పేర్కొన్నారు.



# భూములు త్యాగం చేసిన రైతులను విస్మరించిన బీటీపీఎస్ యంత్రాంగం

**• ప్రజలమౌలిక ఏర్పాట్లలో ప్రభుత్వం, ప్లాంట్ యాజమాన్యం విఫలం • ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌కు మాజీ జెడ్పీటిసి దుర్గ వినతి**

**తొలి అక్షరం/పినపాక, మార్చి16:** భద్రాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణంలో భూములు ఇచ్చిన రైతులకు అన్యాయం జరుగుతుందని, బీటీపీఎస్ యంత్రాంగం అన్నదాతల గ్రామాలలో ప్రజలకు మౌలిక ఏర్పాట్లలో ప్రభుత్వం, తోపాటు,ప్లాంట్ యాజమాన్యం విఫలం ఘోరంగా వైఫల్యం చెందిందని, మణుగూరు మాజీ జడ్పీటీసీ శ్రీమతి పాల్వంచ దుర్గ అన్నారు.ఈ మేరకు ఆమె సోమవా రం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ విద్యా చందన కు వినతిపత్రం సమర్పిం చారు. అనంతరం దుర్గా మాట్లాడుతూ, భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ (బి టి పి ఎస్) స్థాపన సమయంలో భూములు కోల్పో యిన ప్రభావిత గ్రామాల్లోని భూ నిర్వాసి తులకు అలాగే,చిక్కుడుగుంట గ్రామ ప్రజ లు తమ భూములు, ఇళ్లు, ఆలయాలు, జీవనాధారాలు త్యాగం చేశారని, కానీ ఇప్పటికీ ప్రభుత్వం, ప్లాంట్ యాజమాన్యం ఇచ్చిన హామీలు నేటి వరకు అమలు కాక నీటిమట్టలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజ లు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలుతాగునీటి కొరతను తొలగించేందుకు బీటీపీఎస్ యాజమాన్యం ఏర్పాటు చేసిన నీటి ట్యాంకులు ప్రజలకు ఉప యోగపడకుండా నిర్వీర్యమైపోయన్నారు. గోదావరి నది నుండి వచ్చే కలుషిత నీరు తాగి ప్రభావిత గ్రామాల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని, ప్రజలకు ఉపయోగించాల్సిన సి ఎస్ ఆర్ నిధులు పక్క జిల్లాలకు తరలిపోతున్నాయని ఆరోపించారు. ఓ వైపు ప్లాంట్ నుండి వెలువడే ఫ్లై యాష్, దుమ్ము, ఉద్గారాల వల్ల గ్రామస్తులు శ్వాసకోశ వ్యాధులు, చర్మవ్యాధులతో పాటు, పంటల నష్టం వంటి ఇబ్బందులు పడుతున్నారన్నారు.మరోవైపు మణుగూరు నుండి



ఎటురు నాగారం రహదారి, గ్రామ అంతర్గత రహ దారులు దారుణంగా ఉన్నాయన్నారు. రోజువారీ ప్రయాణం ప్రాణహాని కరంగా మారిందని.మౌలిక వసతుల లోపంతో కనీసం వీధి దీపాలు కూడా వెలగని పరిస్థితి నెలకొందన్నారు. గ్రామాలలో అప్రశుద్ధ వాతావరణంతో చెత్త, దోమల సమస్యలు ప్రజల కంటినిండా నిద్రపోని పరిస్థితి ఉందని ఇదేనా పాలకుల ఇచ్చిన అభివృద్ధి అని ఆమె ప్రశ్నించారు. ఇప్పటికైనా పంచాయతీ అధికా రులు ప్లాంట్ యాజమాన్యం స్పందించి గ్రామ స్తుల సమస్యలను పరిష్కరించేందుకు పక్కా ప్రణాళికలు రూపొందించి లాంటి యాజమాన్యం అందించే సి ఎస్ ఆర్ నిధులను నిర్వాసితుల గ్రామాలకు వినియోగించాలని దుర్గా డిమాండ్ చేశారు.

# జాతీయ సేవా రత్న అవార్డు అందుకున్న ఐటీసీ ఉద్యోగి తోకల రమేష్



**బిఎస్ఏ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ చేతులు మీదుగా అందజేత**

**తొలి అక్షరం/పినపాక, మార్చి 16:** అశ్వాపురం మండలం మల్లెలమడుగు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబంలో జన్మించిన తోకల రమేష్ ప్రముఖ కోలాటం మాస్టర్... బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు, సెలక్షన్ కమిటీ చైర్మన్ నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా, ఆదివారం తిరుపతిలో సౌత్ ఇండియా బహుజన రైటర్స్ 18 వ నేషనల్ కాన్ఫిరెన్స్ ఘనంగా ఏర్పాటు చేసారు...2026 సంవత్సరంకు గాను తోకల రమేష్ కు నేషనల్ సేవా రత్న అవార్డు వరించిందివివరాల్లోకి వెళ్తే..ఆయన స్వగ్రామం. ఇల్లందు ఆయన జన్మస్థలం తోకల నరసమ్మ వెంకన్న దంపతులకు జన్మించిన ముగ్గురు కుమారులలో మొదటి సంతానంగా రమేష్ జన్మించారు. చిన్న వయసులోనే, కేవలం అయిదేళ్ల ప్రాయంలో తండ్రిని కోల్పోయినా, తల్లి నరసమ్మ అండతో జీవిత పోరాటాన్ని ధైర్యంగా ఎదుర్కొంటూ ఎదిగారు.మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన పాఠశాల విద్యను పూర్తిచేశారు. అనంతరం పాల్వంచలోని ఏపీ ఆర్ జె సి గురుకుల కాలేజీలో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించారు. తరువాత భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసి, 2003 సంవత్సరంలో ఐటీసీ పేపర్ బోర్డ్స్ సంస్థలో ఉద్యోగ జీవితం ప్రారంభించారు.ఉద్యోగంతో పాటు కళా, సాహిత్య రంగాల్లోనూ రమేష్ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించారు. ఆయన ఒక కవి, రచయిత, గాయకుడు మాత్రమే కాకుండా, ప్రాచీన జానపద కళ అయిన కోలాటం లో ప్రముఖ మాస్టారుగా ప్రసిద్ధి చెందారు. గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ వాటిని కొత్త తరాలకు పరిచయం చేయడంలో ఆయన చేస్తున్న సేవలు ఎంతో ప్రశంసనీయమైనవి.ప్రత్యేకంగా మహిళల సాధికారత కోసం ఆయన చేసిన సేవలు గొప్పవి. ఇప్పటివరకు సుమారు 1500 మంది మహిళలకు ఉచితంగా కోలాటం శిక్షణ ఇచ్చి వారి ప్రతిభను వెలికితీసి, వేదికలపై ప్రదర్శించే అవకాశాలను కల్పించారు.సామాజిక సేవలో కూడా రమేష్ ముందుంటారు. పేదలకు, వృద్ధులకు అవసరమైన సహాయం అందిస్తూ, చదువుకునే పేద విద్యార్థులకు నోట్‌బుక్స్, పుస్తకాలు, స్కూల్ యూనిఫార్మ్ లను అందజేస్తున్నారు. గ్రామీణ క్రీడాకారులకు ఉచితంగా క్రీడా సామాగ్రిని అందించి వారిని ప్రోత్సహిస్తున్నారు.అంతేకాదు, ఇప్పటివరకు 16 సార్లు రక్తదానం చేసి మానవత్వానికి ప్రతీకగా నిలిచారు. సమాజంలో ఆకలితో ఉన్నవారికి అన్నదానం కార్యక్రమాలు నిర్వహిస్తూ సేవా మార్గంలో ముందుకు సాగుతున్నారు.సాహిత్యం, కళ, సమాజ సేవ అనే మూడు రంగాలలోనూ తన ముద్రను వేసుకున్న తోకల రమేష్ నిజమైన సేవాభావి, సాంస్కృతిక కార్యకర్తగా నిలిచారు. ఆయన చేస్తున్న సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తూ, యువతకు ప్రేరణగా మారుతున్నాయి.అటువంటి మహనీయ వ్యక్తిత్వం కలిగిన తోకల రమేష్ సత్కరించడం అంటే ఒక వ్యక్తిని గౌరవించడం మాత్రమే కాదు, సేవా భావాన్ని, కళా సంపదను, మానవతా విలువలను గౌరవించినట్లే. ఆయన మరింత ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ సమాజానికి ఇంకా ఎన్నో సేవలు చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, ఈ సత్కారాన్ని అందజేయడం మనందరికీ గర్వకారణం మండల ప్రజలతో పాటు తోటి ఉద్యోగులు కొనియాడారు.

# భారతీయ జనతా మండల పార్టీ ఆధ్వర్యంలో కోతుల బెడద నివారణ



**తొలి అక్షరం/వలిగొండ, మార్చ్ 16:** మండల అధ్యక్షుడు బొల్లా సుదర్శన్ గారి ఆధ్వర్యంలో వలిగొండ పట్టణంలో ముఖ్యంగా కోతులు,కుక్కలు బెడద నుండి వలిగొండ ప్రజలకు విముక్తి కలిగించాలని,అట్లాగే వలిగొండ పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రేబిస్ వాక్సిన్ అందుబాటులో ఉంచాలని, అట్లాగే 24 గంటలు వైద్య సదుపాయం కల్పించాలని స్థానిక సర్పంచ్ కుంభం వెంకటపాపిరెడ్డి గారికి కోరుతూ వినతిపత్రం ఇయ్యడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు బంధారపు లింగస్వామి, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చు శ్రీనివాస్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గంగదరి దయాకర్,బీజేపీ వార్డు సభ్యులు మైసోళ్ల రామనర్సు, దంతురి అరుణ్ ,బీజేపీ మండల కార్యదర్శులు కీర్తి వెంకటేష్, మైసోళ్ల మత్సగిరి,బీజేవైయం అసెంబ్లీ కన్వీనర్ బుంగమట్ల మహేష్,బీజేపీ నాయకులు పాతకోట నరేష్,ఎర్రబోలు జంగయ్య, సోమ శ్రవణ్ కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు..

# పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని సన్మానించిన హన్మకొండ ఐఎన్‌టియూసి ఎక్స్ ప్రెసిడెంట్ కరాబు రాజేశ్వరరావు



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** 58 వ డివిజన్ అభివృద్ధి పనుల శంకుస్థాపన కు విచ్చేసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించిన స్థానిక నాయకులు హన్మకొండ ఐ ఎన్ టి యూ సి ఎక్స్ ప్రెసిడెంట్ కరాబు రాజేశ్వరరావు మాట్లాడుతూ డివిజన్ లోని సమస్యలకు పూర్తి స్థాయిలో పరిష్కారం చేయాలని ఎమ్మెల్యే ను కోరగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి ప్రతీ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని అభివృద్ధి విషయంలో వెనుకడుగు వేసేది లేదని నాయిని చెప్పారని తెలిపారు

# కార్పెంటర్స్ అందరూ ఐక్యంగా ఉండాలి: అసోసియేషన్ అధ్యక్షులు రమణాచారి



**తొలి అక్షరం/పినపాక, మార్చి 16:** కార్పెంటర్స్ అందరూ ఐక్యంగా ఉంటూ ఒకరికొకరు సహకరించుకోవాలని కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోయిలకుంట్ల రమణాచారి అన్నారు. సోమవారం పినపాక మండలంలోని ఏడుళ్ల బయ్యారం గ్రామంలో కార్పెంటర్స్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పెంటర్ల వృత్తి అభివృద్ధి, కార్పెంటర్లకు ఎదురవుతున్న సమస్యలు, ప్రభుత్వ సహాయం వంటి అంశాలపై చర్చించారు. కార్పెంటర్లకు ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలు అందించాలని సభ్యులు కోరారు. అలాగే ఆధునిక పరికరాలు, శిక్షణ కార్యక్రమాలు అందించి వృత్తిని అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. సంఘం బలోపేతా నికి సభ్యులంతా ఐక్యంగా పనిచేయాలని నాయకులు పిలుపుని చ్చారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు తంగెల్ల పల్లిసురేష్, సింహాద్రి , వీరభద్రం ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం







**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 16:** నకిరేకల్ మండలం పాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీ వార్డు వార్డు మెంబర్ ఎలిజాల నాగరాజు మాతృమూర్తి అయిన పద్మ అనారోగ్యంతో మృతిచెందగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి దహన సంస్కారాల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేసి కుటుంబసభ్యులను ఓదార్చినదైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పాలెం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చింత పున్నమయ్య,శేఖర్,భాగ్యరాజు,కళ్లేపల్లి వెంకన్న,రాయుడు, నరేష్ ,యాదగిరి మరియు తదితరులు..

# ప్రజా వైద్యం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు





**●రామన్నపేట ప్రభుత్వాసుపత్రిని వంద పడకలుగా మార్చాలి ●సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జహంగీర్ ●ప్రారంభమైన సిపిఎం నిర్వహిక నిరాహార దీక్షలు**

**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 16:** రామన్నపేట ప్రభుత్వాసుపత్రిని వంద పడకలుగా మార్చి అసెంబ్లీ సమావేశాల్లో 40 కోట్లు నిధుల కేటాయించి పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం మండల కమిటి ఆధ్వర్యంలో నిర్వహించిన నిరవధిక నిరాహార దీక్షలు సోమవారం స్థానిక ప్రభుత్వాసుపత్రి గేటు ముందు ప్రారంభించడం జరిగింది. సిపిఎం మండల నాయకులు 8 మంది నిర్వహిక దీక్షలో కూర్చోగా వారికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎంపీ జహంగీర్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు లేక అశోక్ రెడ్డి పూలమాలవేసి దీక్షలు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస మౌలిక వస్తు లేక ఈ ప్రాంత ప్రజలకు ప్రజా వైద్యం అందకుండా పోతుందని అత్యవసర పరిస్థితి వస్తే దూరప్రాంతాలకు పోవాల్సిన దుస్థితి ఏర్పడిందని నియోజకవర్గ కేంద్రంగా 8 మండలాల గ్రామాల ప్రజలకు 56 సంవత్సరాల నుండి వైద్య సేవలు అందించిన ప్రభుత్వ ఆసుపత్రి నేడు పరిమితమైన పాత భవనంలో ఎప్పుడు కోలుతుందో తెలియని ప్రమాద పంచుల్లో ఉందన్నారు. ఏరియా ఆసుపత్రి బోర్డు పెట్టి 10 సంవత్సరాలు గడుస్తున్న ఆచరణకు నోచుకోలేదని 50 పడకల కోసం అప్పటి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శిలాఫలకం వేసి మూడు సంవత్సరాలు గడుస్తున్న కనీసం నిధులు రాక దుర్భర పరిస్థితిలో ఉందని అన్నారు. ఈ ప్రభుత్వాసుపత్రి ప్రధమ చికిత్స, పోస్టుమార్టంలకే పరిమితమైంది తప్ప పేదలకు వైద్యం ఉండడం లేదని వాపోయారు ప్రతిరోజు 400 మంది అవుట్ పేషెంట్లు వైద్యం కోసం వస్తారని రోగుల సంఖ్యకు అనుగుణంగా డాక్టర్లు లేకపోవడంతో ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తుందని, ప్రాంత ప్రజలకు వైద్యం అందని ద్రాక్షలా మారింది అన్నారు. గర్భిణీ స్త్రీలకు కనీసం స్కానింగ్ లేకపోవడంతో ప్రతిసారి ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తుందని ప్రసవాల సంఖ్య గణనీయంగా తగ్గిందని వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి పై ప్రభుత్వ యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన స్పందించి ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లో 40 కోట్ల రూపాయల నిధులు కేటాయించి వంద పడకల నూతన భవనం నిర్మించి కనీసం మౌలిక సదుపాయాలు కల్పించాలని పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలని ప్రభుత్వ ఆసుపత్రి పై స్పష్టమైన ప్రకటన చేసేదాకా నిరాహార దీక్షలకు కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు మేక అశోక్ రెడ్డి పాల్గొన్నారు. **నిరవదిక నిరాహార దీక్షలో కూర్చున్న నాయకులు సిపిఎం** జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జలల పెంటయ్య మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర నరసింహా చారి కందుల హనుమంతు మండల కమిటీ సభ్యులు గొరిగే సోములు నాగటి ఉపేందర్ వేముల సైదులు చానకొండ రాము మొత్తం ఎనిమిది మంది ఉన్నారు. ఈ దీక్షలకు తెలుగుదేశం పార్టీ నాయకులు ఫజల్ బేగ్, నకిరేకంటి గణేష్,దండగుల రాములు,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నోముల చిరంజీవి, గీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు గాజుల ఆంజనేయులుసంఘీభావం తెలిపారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, బల్గూరి అంజయ్య మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్,కల్లూరి నగేష్, జంపాల అండాలు మండల నాయకులు గన్నెబోయిన విజయభాస్కర్,నీల అయిలయ్య, ఎండీ రషీద్,గాదె నరేందర్, ఆవనగంటి నగేష్, బొడిగె రజిత, తొలుపునూరి శ్రీనివాస్,మేడి గణేష్, శాఖ కార్యదర్శులు మునికుంట్ల లెనిన్,తాళ్లపల్లి జితేందర్, పులిబిక్షం, గుండాల ప్రసాద్, గోగు లింగస్వామి, కొమ్ము అంజమ్మ,కూనూరు మల్లేశం, గన్నెబోయిన శ్రీనివాస్, ఆవనగంటి రవీందర్ పాల్గొన్నారు.




## గ్రామ ఉమ్మడి బావి నుండి అక్రమంగా నీటి మళ్లింపు: మోటార్లు సీజ్ చేసిన పంచాయతీ అధికారులు

**తొలి అక్షరం/పెద్ద వంగర మార్చి 16:** మండల పరిధిలోని రాజమాన్సింగ్ తండాలో గ్రామ ప్రజల అవసరాల కోసం ఉన్న ఉమ్మడి బావి నుండి కొందరు వ్యక్తులు అక్రమంగా నీటిని మళ్లించడంపై గ్రామ పంచాయతీ యంత్రాంగం కఠిన చర్యలు తీసుకుంది. వివరాల్లోకెళ్తే గ్రామస్తుల తాగునీటి మరియు ఇతర అవసరాల కోసం వినియోగించే బావి నుండి, కొందరు వ్యక్తులు తమ సొంత లాభం కోసం, పొలాలకు నీటిని మళ్లించేందుకు నిన్న రాత్రి రహస్యంగా మోటార్లను ఏర్పాటు చేశారు. దీనివల్ల గ్రామంలో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉందని గమనించిన పంచాయతీ కార్యదర్శి మరియు సిబ్బంది, ఈరోజు ఉదయం తనిఖీలు చేపట్టారు. అక్రమంగా అమర్చిన మోటార్లను గుర్తించి, వాటిని వెంటనే తొలగించి గ్రామ పంచాయతీ కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ ప్రజలందరికీ చెందాల్సిన ప్రభుత్వ ఆస్తులను, వనరులను స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకోవడం చట్టరీత్యా నేరం. గ్రామంలో నీటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ఎవరైనా సరే నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదు అని స్పష్టం చేశారు. **అక్రమ కనెక్షన్లు వద్దు:** గ్రామ పంచాయతీ పరిధిలోని బావులు, ట్యాంకుల నుండి అనుమతి లేకుండా నీటిని వాడకూడదు. మళ్ళీ ఇలాంటి చర్యలకు పాల్పడితే భారీ జరిమానాతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ ఆస్తుల దుర్వినియోగాన్ని గమనిస్తే వెంటనే పంచాయతీ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ఈ చర్యతో తండాలో అక్రమంగా నీటిని వాడుతున్న వారిలో భయం మొదలైంది. ప్రభుత్వ వనరులను కాపాడటంలో అధికారులు చూపిన చొరవను గ్రామస్తులు అభినందిస్తున్నారు.

## పుట్టినరోజు వేడుకలకు మాజీ గుట్ట చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి



**తొలి అక్షరం/వలిగొండ, మార్చ్ 16:** మొగిలిపాక గ్రామానికి చెందిన 3వ వార్డు సభ్యులు మచ్చ నిత్య-నవీన్ గార్ల కుమారుడు మచ్చ ప్రజ్వల్ పుట్టినరోజు వేడుకకు కుటుంబ సభ్యులతో కలిసి హాజరైన మొగిలిపాక అభివృద్ధి ప్రదాత, శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి గారు,మాజీ సర్పంచ్ ముద్దసాని శశికళ రెడ్డి గారు,వార్డు సభ్యులు పబ్బు శిరీష-బాలక్రిష్ణ,మచ్చ సునీత-స్వామి,కిరణ్ రెడ్డి గారి అభిమానులు మొగిలిపాక దుర్గయ్య,చలిచీమల క్రిష్ణ పబ్బు బాలక్రిష్ణ,గుండెపూరి ఉపేందర్,రాపోతుల శ్రీకాంత్,మొగిలిపాక నరేష్,జక్కుల అమరేందర్, షేక్ అజీత్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# శ్రీ పరాభవ నామ సంవత్సర నూతన పంచాగ ఆవిష్కరణ

**●అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు**

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** హనుమకొండ ట్రైలర్ స్ట్రీట్ లోని సన్షైన్ కన్వెన్షన్ హాల్ లో ఉగాది ప్రత్యేక పురస్కారాలు నిర్వహించారు. మన జాతి ఔన్నత్యం కోసం నిర్వహించిన ఈ ఉత్సవానికి తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ/ విశ్వకర్మ సంఘం,విశ్వబ్రాహ్మణ (వి ఒ పి ఎ)వరంగల్ ఉమ్మడి జిల్లా కమిటీ,శ్వబ్రాహ్మణ డాక్టర్స్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా,కామాక్షి విశ్వబ్రాహ్మణ మహిళా సంక్షేమ పరపతి సంఘం,విశ్వబ్రాహ్మణ అర్చక పౌరోహిత సంఘం,హనుమకొండ జిల్లా విశ్వబ్రాహ్మణ/ విశ్వకర్మ సంఘం,వరంగల్ జిల్లా విశ్వబ్రాహ్మణ/ విశ్వకర్మ సంఘం,విశ్వబ్రాహ్మణ / విశ్వకర్మ అడ్వోకేట్స్ అసోసియేషన్ - ఉమ్మడి వరంగల్,కార్పెంటర్స్ వర్కర్స్ యూనియన్ - వరంగల్ ఉమ్మడి జిల్లా,స్వర్ణకార సంఘాలు - వరంగల్ ఉమ్మడి జిల్లా వారు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని వివిధ రంగాలలో నిష్ణాతులైన మహిళలను సన్మానించారుదబ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పరాభవ నామ సంవత్సర ఉగాది పంచాంగాన్ని ఆవిష్కరించిన ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సమితి వ్యవస్థాపకులు గంగు ఉపేంద్ర శర్మ,భద్రకాళి శేషుప్రావ కొక్కొండ విజయ్ బాబు,రామగిరి సోమలింగాచార్యులు,శ్రీరామోజు సుందరమూర్తి, చొల్లేటి కృష్ణమాచార్యులు,అలుగోజు కృష్ణమూర్తి పాల్గొని పంచాంగ కర్తలు ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ముహూర్తాలు,పండుగల విషయంలో ప్రజల మనోభీష్టాలు నెరవేరేలా పంచాంగాలను సిద్ధం చేయాలని సూచించారు. పండుగల విషయంలో విభిన్న అభిప్రాయాలు ఉండకూడదని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సమ్మక్కసారలమ్మ జాతర, బతుకమ్మ పండుగ,దసరా ఉత్సవాలు వంటి పండు






గలు అత్యంత ప్రాముఖ్యత కలిగినవని పేర్కొన్నారు.

## నేషనల్ లెవెల్ కుంగ్ ఫు పోటీల్లో న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ విద్యార్థుల ఘన విజయం





**తొలి అక్షరం/షాద్ నగర్,మార్చి16:** షాద్‌నగర్ పట్టణ కేంద్రంలోని ఠాగూర్ పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన 'నేషనల్ లెవెల్ ఓపెన్ కుంగ్ ఫు కరాటే ఛాంపియన్‌షిప్' పోటీల్లో స్థానిక న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్ పర్యవేక్షణలో శిక్షణ పొందిన విద్యార్థులు తమ విన్యాసాలతో అందరినీ ఆకట్టుకొని పలు ట్రోఫీలు, మెడల్స్, సర్టిఫికేట్లను కైవసం చేసుకున్నారు. కుంగ్ ఫు మాస్టర్ బాలరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ జాతీయ స్థాయి పోటీలకు వివిధ జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో క్రీడాకారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుంగ్ ఫు గ్రాండ్ మాస్టర్ వీరాచారి హాజరై, పోటీలను పర్యవేక్షించడమే కాకుండా విజేతలకు బహుమతులు అందజేశారు. న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీకి చెందిన విద్యార్థులు ప్రేమ్ కుమార్, రాహుల్ కట్ట, ఫైట్ విభాగాల్లో అగ్రస్థానంలో నిలిచి ట్రోఫీలను సొంతం చేసుకున్నారు. వీరితో పాటు అకాడమీకి చెందిన మరికొందరు చిన్నారులు కూడా మెరుగైన ప్రదర్శన ఇచ్చి మెడల్స్, ప్రశంసా పత్రాలను అందుకున్నారు. విద్యార్థుల ప్రతిభపై మాస్టర్ అహ్మద్ ఖాన్ హర్షం వ్యక్తం చేస్తూ, విజేతలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రతి పల్లె అభివృద్ధి పథంలో పయనిస్తుంది



**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**మొండోని రాయి తాండలో నూతన రేషన్ దుకాణం ప్రారంభం**

**అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే**

**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి16:** ప్రజా పాలనలో ప్రతి గ్రామం, ప్రతి తండా సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని మొండోని రాయి తండాలో నూతనంగా మంజూరైన రేషన్ దుకాణాన్ని ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. అదేవిధంగా గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, అందులో భాగంగానే ప్రజల ముంగిటకే రేషన్ సరుకులను అందించేందుకు ఈ నూతన దుకాణాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ముఖ్యంగా ఈ గ్రామ ప్రజలు చుట్టూ ఉన్న గ్రామాలకు వెళ్లి రేషన్ తీసుకోవాల్సిన పరిస్థితి నెలకొనడంతో వారి సమస్యను సర్పంచ్ తేజ్య నాయక్, మరికొంత మంది నేతలు తన దృష్టికీ తీసుకురావడం జరిగిందని, వెంటనే సమస్య పరిష్కారానికి తండాలోనే రేషన్ తీసుకునే విధంగా నూతన రేషన్ దుకాణాన్ని మంజూరు చేయడం జరిగిందన్నారు. గ్రామ ప్రజలు ఈ అవకాశంను ఉపయోగించుకోవాలని సూచించారు. **తండా పేరు మార్చాలి : గ్రామస్తులు ఎమ్మెల్యే కు విన్నతి** మొండోని రాయి తండా గా ఉన్న తమ ఊరి పేరుతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్యే కు వివరించారు. గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామస్తులంతా కలిసి ఊరి పేరు మార్చాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసుకొని తమరికి విన్నపిస్తున్నామని ఎమ్మెల్యేకు వివరించారు. తమ గ్రామాన్ని 'లక్ష్మి నగర్ తండా'గా పేరు మార్చాలని గ్రామస్తులు చేసిన విన్నపంపై ఆయన సానుకూలంగా స్పందిస్తూ, అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. అనంతరం సర్పంచ్ తేజ్య నాయక్ మాట్లాడుతూ.. నియోజకవర్గ సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎప్పుడూ ముందుంటారని కొనియాడారు. గ్రామంలో ఇప్పటికే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు, పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, వీటికి ఎమ్మెల్యే పూర్తి సహకారం అందిస్తున్నారని తెలిపారు. గతంలో రేషన్ సరుకుల కోసం మైళ్ల దూరం వెళ్లి గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగానే స్పందించి, వెంటనే కొత్త రేషన్ షాపు మంజూరు చేయించినందుకు సర్పంచ్ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బుజ్జిబాబు నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, మాజీ సర్పంచ్ రవి, మల్లారెడ్డి, కిషన్ నగర్ సర్పంచ్ నర్సమ్మ నరసింహ, చించుడు సర్పంచ్ శ్రీనివాస్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు శీను నాయక్, గ్రామ పెద్దలు కుమార్, శంకర్, నరేష్, సూర్య, వినోద్, రమేష్, వెంకటేష్, మోహన్, పార్టీ నేతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## కుంగ్ ఫులో సత్తా చాటిన మాగ్నెట్ పాఠశాల విద్యార్థులు

**●న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీలో మాస్టర్ అహ్మద్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు ●రతన్ టాటా నేషనల్ లెవెల్ కుంపు పోటీల్లో ఉత్తమ ప్రతిభ**

**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి16:** షాద్ నగర్ పట్టణ కేంద్రంలో నిర్వహించిన నేషనల్ లెవెల్ కుంగ్ ఫు పోటీలలో షాద్ నగర్ లోని మ్యాగ్నెట్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న రాహుల్, విశ్వదీప్ సాగర్ తదితర విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి అందరినీ ఆకట్టుకున్నారు. ముఖ్యంగా రాహుల్ ఫైట్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి ట్రోఫీ నీ కైవాసం చేసుకోవడం తన విన్యాసులతో అందరినీ ఆకట్టుకున్నారు. అదేవిధంగా విశ్వదీప్ సాగర్ తదితర విద్యార్థులు తమ విన్యాసాలను ప్రదర్శించి మెడల్స్ సర్టిఫికెట్లను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు కనబరిచిన ప్రతిభ పట్ల వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యంగా కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ విద్యార్థుల పట్ల చూపిస్తున్న శ్రద్ధకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.







## క్రికెట్‌ని వీడియో గేమ్‌లా ఆడుతున్నాడు

**- వైభవ్ సూర్యవంశీపై సంజూ ఫన్నీ సెటైర్**

తన విధ్వంసకర బ్యాటింగ్‌తో బౌలర్స్‌కి చుక్కలు చూపిస్తున్న వైభవ్ సూర్యవంశీ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇటీవల జరిగిన ఖ-19 ప్రపంచ కప్‌లో తన మార్క్ బ్యాటింగ్‌తో భారత్ కప్ గెలిపించడంలో కీలక పాత్ర పోషించాడు. ఇకపోతే తాజాగా జరిగిన ఓ కార్యక్రమంలో సంజు శాంసన్ వైభవ్ సూర్యవంశీకి సంబంధించిన ఓ ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నాడు. ఐపీఎల్ అరంగేట్రానికి ముందు రాహుల్ ద్రావిడ్‌తో జరిగిన సంభాషణను గుర్తు చేశాడు. మ్యాచ్‌కు ముందు రాహుల్ వైభవ్‌ని గదికి పిలిచి ఈరోజు నీ గేమ్ ప్లాన్ ఏంటి అని అడగగా.. "సర్.. ఏం ప్రత్యేక ప్లాన్ లేదు. నా ఆటనే ఆడతానని.. మొదటి బంతి నా జోన్‌లో వస్తే గాల్లోకి పంపేస్తానని చెప్పాడని.. చివరకు అదే చేసి చూపించాడన్నాడు. ఆ మాటలు చెప్పినట్టుగానే వైభవ్ గ్రౌండ్‌లో ఆడాడని.. అతను క్రికెట్ ఆడుతున్న విధానం "ఒక వీడియో గేమ్" లాగా ఉంటుందని సంజు శాంసన్ అన్నాడు.

# సంజూ శాంసన్ అత్యంత ప్రమాదకరమైన ఆటగాడు

**టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ వెల్లడి**

టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ 2026 ు20 ప్రపంచకప్‌లో టీమిండియాకు అత్యంత ప్రమాదకరమైన ఆటగాడిగా ఓపెనర్ సంజూ శాంసన్‌ను అభివర్ణించారు. సంజూ శాంసన్ తనదైన రోజున పవర్ ప్లేలో ప్రత్యర్థి జట్ల నుంచి మ్యాచ్‌ను లాగేసుకోగలడని గంభీర్ అన్నాడు. ఇండియా మూడోసారి ు20 ప్రపంచకప్ నెగ్గడంలో సంజు కీలక పాత్ర పోషించాడని, అతని బ్యాట్ పవర్ పట్ల తమకు ఎప్పుడూ అనుమానం లేదని గంభీర్ ప్రశంసలు కురిపించాడు. తొలి ఆరు ఓవర్లలోనే జట్టుని గెలిపించే సత్తా సంజుకు ఉందని గౌతమ్ గంభీర్ స్పష్టం చేశాడు. వరల్డ్ కప్ తుది జట్టులో ముగ్గురు లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్లు ఉన్నప్పటికీ, కేవలం కాంబినేషన్ మార్చడం కోసం కాకుండా జట్టులో మరింత దూకుడు పెంచేందుకే శాంసన్‌ను ఎంపిక చేశామని ఆయన తెలిపారు. గత ఏడాదిన్నర కాలంగా జట్టులో వీలైనంత దూకుడుగా ఆడాలనే సిద్ధాంతంతో ఉన్నామని గంభీర్ పేర్కొన్నారు. అందుకే ఆఫ్ స్పిన్నర్‌కు కౌంటర్ ఇచ్చేందుకు కాకుండా, టాప్ ఆర్డర్ పవర్ పెంచేందుకు, పవర్ ప్లేలో మరింత దూకుడుగా ఆడేందుకే సంజును ఓపెనర్‌గా దింపామన్నారు. ఒక్కొక్కసారి సంజు జోరు మొదలైతే, ఆరు ఓవర్లలోనే మ్యాచ్‌ను నిలబెట్టగలడని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. సంజు మెరుపు బ్యాటింగ్ శైలిపై తమకు ఎలాంటి సందేహాలు లేవని, అతను ఏం చేయగలడో తమకు బాగా తెలుసని గంభీర్ తెలిపారు. టాప్ ఆర్డర్‌లో చెలరేగిపోయే మరో బ్యాటర్ ఉంటే బాగుంటుందనే ఉద్దేశంతో నాకౌట్ సమయంలో శాంసన్‌ను తీసుకొచ్చామని గంభీర్ స్పష్టం చేశాడు. ఈ వ్యాఖ్యలు ఢిల్లీలోని ఐసీసీ వార్షిక అవార్డుల వేడుక కార్యక్రమంలో గౌతమ్ గంభీర్ చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం ఇవి వైరల్‌గా మారాయి.



# ఈసారి కూడా చెన్నై సూపర్‌కింగ్స్ ట్రోఫీ గెలవదు



**● భారత మాజీ క్రికెటర్ ఆకాష్ చోప్రా సంచలన వ్యాఖ్యలు**

ఐసీసీ టీ20 ప్రపంచకప్ టోర్నీ ఇటీవలే ఘనంగా ముగిసింది. వరుసగా రెండోసారి భారత జట్టు విశ్వవిజేతగా నిలిచింది. ఇప్పుడు మరోసారి క్రికెట్ అభిమానులను రంజింపజేసేందుకు ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్ సిద్ధమవుతుంది. ఈ ఐపీఎల్ 19వ సీజన్ మార్చి 28న అట్టహాసంగా ప్రారంభం కానుంది. అయితే ఈ టోర్నీ ప్రారంభం ముందే మాజీ క్రికెటర్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. చెన్నై సూపర్ కింగ్స్ ఈసారి కూడా కప్ గెలిచే సూచనలు లేవని వెల్లడించాడు. ఇంతకీ అతనెవరో తెలుసా మార్చి 28న ప్రారంభం కానున్న ఐపీఎల్ తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు , సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌కు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదిక కానుంది. గత సీజన్‌లో విన్నర్‌గా నిలిచిన ఆర్సీబీ జట్టు మరోసారి తమ సత్తా చాటాలని కృషి చేస్తోంది. రాబోయే ఐపీఎల్ సీజన్ కోసం క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తుండగా.. భారత మాజీ క్రికెటర్ ఆకాష్ చోప్రా సంచలన వ్యాఖ్యలు చేశాడు. మహేంద్ర సింగ్ ధోనీ ఉన్నా ఈసారి కూడా చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ప్లేఆఫ్స్ చేరడం కష్టమని అభిప్రాయపడ్డాడు. అయితే ఈ క్రమంలో ఈసారి ఐపీఎల్ ప్లేఆఫ్స్‌కు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు చేరే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆకాష్ చోప్రా వెల్లడించాడు. అయితే ఏ జట్టు ఈసారి విన్నర్‌గా నిలవబోతుందనే ప్రశ్నకు ఆకాష్ చోప్రా ఆసక్తికర సమాధానం ఇచ్చాడు. ఏ జట్టు గెలుస్తుందో తనకు తెలియదని అంటున్నారు. బహుశా ఢిల్లీ క్యాపిటల్స్ ఈసారి ట్రోఫీ గెలుచుకోవచ్చని అన్నాడు. తన అభిప్రాయం అదే అని చెప్పుకొచ్చాడు. అయితే ఈ సీజన్‌లో సంజూ శాంసన్ అత్యధిక రన్స్ రాబట్టి ఆరెంజ్ క్యాప్ దక్కించుకుంటాడని.. అలాగే జస్‌ప్రీత్ బుమ్రా అత్యధిక వికెట్లతో పర్పుల్ క్యాప్ గెలుచుకుంటాడని ధీమా వ్యక్తం చేశాడు. 2025లో జరిగిన ఐపీఎల్ సీజన్‌లో సీఎస్‌కే జట్టు పరమచెత్తగా ఆడింది. ఆడిన 14 మ్యాచ్‌ల్లో 10 ఓడిపోయి నిష్క్రమించిన మొదటి జట్టుగా నిలిచింది.



## సీక్రెట్‌గా పెళ్లి చేసుకున్న యశ్ దయాళ్

టీమ్‌ఇండియా క్రికెటర్ యశ్ దయాళ్ వివాహ బంధంలోకి అడుగుపెట్టినట్లు తెలుస్తోంది. సోషల్ మీడియా కంటెంట్ క్రియేటర్, ఇన్‌ఫ్ల్యూయెన్సర్ శ్వేతా పుంధీర్ ను అతడు పెళ్లి చేసుకున్నట్లు సమాచారం. ఉత్తర్ ప్రదేశ్‌లోని నోయిడాలో ఫిబ్రవరి 04న వీళ్ల పెళ్లి ఇరు కుటుంబాల సమక్షంలో ఎలాంటి హడావుడి లేకుండా జరిగినట్లు తెలుస్తోంది. గతనెల పెళ్లి జరిగినా ఈ విషయాన్ని గోప్యంగా ఉంచుతున్నారని వార్తలు వస్తున్నాయి. అయితే శ్వేత ఇన్‌స్టాగ్రామ్‌లో రీసెంట్ పోస్టులతో పెళ్లి వార్తలకు బలం చేకురుతోంది. కానీ అధికారికంగా ఈ జంట పెళ్లి గురించి మాత్రం ఎక్కడా చెప్పడం లేదు. నాలుగు వారాల కింద శ్వేత తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్టు షేర్ చేసింది. ఇందులో ఆమె నుదుటన సిందూర్, చేతులకు మెహెందీ, గాజులు వేసుకొని మిర్రర్ సెల్ఫీ తీసుకుంది. ఈ పోస్టుకు యశ్ దయాళ్‌ను ట్యాగ్ చేసింది. దీనికి దయాళ్ కూడా హార్ట్ ఇమోజీతో కామెంట్ చేశాడు. ఈ పోస్టు పెద్దగా వైరల్ కాలేదు. కానీ తాజాగా మరో పోస్టు చేసింది.

# ఆర్‌సీబీకి పెద్ద ఉపశమనం



ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి ముందు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)కు పెద్ద ఉపశమనం లభించింది. బెంగళూరులో చిన్నస్వామి స్టేడియంలో మ్యాచ్‌లు నిర్వహించుకునేందుకు కర్ణాటక ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ స్టేడియంలోని భద్రత, సంసిద్ధత చర్యలను పరిశీలించి క్లీన్ చీట్ ఇచ్చింది. దాంతో కర్ణాటక ప్రభుత్వం మ్యాచ్‌లు నిర్వహించేందుకు అనుమతిచ్చింది. సోమవారం విధాన సౌధలో హోం మంత్రి జి పరమేశ్వర అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. దాంతో ఆర్‌సీబీ హోమ్ మ్యాచ్‌లు చిన్నస్వామి స్టేడియం వేదికగా జరగనున్నాయి. ఐపీఎల్ 2026 సీజన్‌లో ఆర్‌సీబీ.. చిన్నస్వామి స్టేడియంలో 5 మ్యాచ్‌లు ఆడనుంది. తన రెండో హోమ్ గ్రౌండ్‌గా రాయ్‌పుర్‌లోని షహీద్ వీర్ నారాయణ సింగ్ స్టేడియాన్ని ఎంచుకున్న ఆర్‌సీబీ.. అక్కడ రెండు లీగ్ మ్యాచ్‌లు ఆడనుంది.ఐపీఎల్‌లో ఒక ప్లే ఆఫ్ మ్యాచ్, ఫైనల్ కూడా బెంగళూరులో నిర్వహించే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. గతేడాది ఆర్‌సీబీ విజయోత్సవ ర్యాలీ సందర్భంగా తొక్కిసలాట చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 11 మంది అభిమానులు ప్రాణాలు కోల్పోయారు.ఈ ఘటనపై సీరియస్ అయిన ప్రభుత్వం.. జస్టిస్ కున్హా సారథ్యంలోని కమిటీతో విచారణ జరిపించింది. ఆ కమిటీ సూచనల మేరకు కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో భద్రతా చర్యలు చేపట్టింది. తొక్కిసలాట వంటి ఘటనలు పునరావృతం కాకుండా చిన్నస్వామి స్టేడియంలో ఐపీఎల్ మ్యాచ్‌ల సందర్భంగా 35 వేల మంది ప్రేక్షకులకు మాత్రమే అనుమతి ఇవ్వనున్నారు. అలాగే చివరి నిమిషంలో రద్దీని నివారించడానికి మ్యాచ్‌కు ముందు 3, 4 గంటల ముందే స్టేడియం గేట్లను తెరవనున్నారు. మహిళలు, పిల్లలకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయనున్నారు. బెంగళూరు మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ భాగస్వామ్యంతో టికెట్ కలిగి ఉన్న ప్రేక్షకులకు మెట్రోలో ఉచిత ప్రయాణ వసతి కల్పించనున్నారు.

# డాక్టర్ టి.వెంకట రామరావుకు అశ్రు నివాళి

**- పెద్దనాన్న కుమారుడు డా. జితేందర్ రావు ఆధ్వర్యంలో నివాళి**


**- శాస్త్రోక్తంగా ద్వాదశ దిన కర్మ కార్యక్రమాలు**

**- కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ఆధ్యాత్మికంగా ఉదక శాంతి**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి.సైదులు),మార్చి16:** డా.టి . వెంకట రామ రావు ఆత్మశాంతిని కాంక్షిస్తూ నిర్వహించిన ఉదక శాంతి మరియు ద్వాదశ దిన (12వ రోజు) కార్యక్రమాలు సోమవారం భక్తిశ్రద్ధలతో ముగిశాయి. తన బాబాయి అయిన రామారావు అంత్యక్రియల నుంచి నేటి కర్మకాండల వరకు అన్ని కార్యక్రమాలను సీనియర్ జర్నలిస్టు డాక్టర్ జితేందర్ రావు తనుగుల తన కుటుంబ బాధ్యతగా భావించి ఈ కార్యక్రమాలను స్వయంగా పర్యవేక్షించి శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆయన సతీమణి రేణుకతో కలిసి ఈ పుణ్యకార్యంలో పాల్గొని కార్యక్రమాన్ని ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగించారు.వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య సంప్రదాయబద్ధంగా సాగిన ఈ క్రతువులో బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని మరణించిన వారి ఆత్మకు సద్గతులు కలగాలని ప్రార్థించారు. **స్మరణలో ఆత్మీయులు:** ఈ సందర్భంగా డాక్టర్ రామారావు ధర్మపత్ని శ్రీదేవి (చిన్నమ్మ) తన భర్తతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. కుమార్తెలు శిరీష, హిమబిందు, ఇందిర ప్రియదర్శిని తమ కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించారు. అల్లుడు శశి కుమార్, కుటుంబ సభ్యులు సతీష్ కుమార్, శశికళ,జ్యోతి, సుహర్షి, హర్ష, చంద్రిక, ధనుష్ మరియు మనవడు, మనవరాళ్లు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. **గణనీయమైన ఏర్పాట్లు:** ప్రముఖులు డాక్టర్ టి .ఆర్.కే. రావు( డైరెక్టర్ జనరల్ మైనింగ్ నాగ్ పూర్) కుటుంబ సభ్యులు, డాక్టర్ జితేందర్ రావు తల్లి రేవతి తదితరులు హాజరై నివాళులర్పించిన వారిలో ఉన్నారు. కాగా ఈ కార్యక్రమం విజయవంతంగా, నిర్విఘ్నంగా సాగడంలో శ్రీ సదాశివ రావు విష్ణుదాస్ విశేష కృషి చేశారు.ఆయన సమర్థవంతమైన పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు శాస్త్రోక్తంగా పూర్తి చేయబడ్డాయి. కుటుంబ సభ్యుల కర్తవ్యబోధ, భక్తి భావం ఈ కార్యక్రమం పొడవునా ప్రతిబింబించాయి.

# హర్షిత్ రాణా ఈ ఏడాది ఐపీఎల్ నుంచి అవుట్!



ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి మరికొద్ది రోజులే సమయం ఉన్న వేళ, కోల్‌కతా నైట్ రైడర్స్ (ఖఖ=) జట్టుకు భారీ షాక్ తగిలింది. ఆ జట్టు స్టార్ ఫాస్ట్ బౌలర్ హర్షిత్ రాణా ఈ ఏడాది ఐపీఎల్ నుంచి దాదాపుగా తప్పుకున్నట్లే కనిపిస్తోంది. ఇటీవల జరిగిన బీసీసీఐ నమన్ అవార్డ్స్ 2026 వేడుకలో హర్షిత్ కనిపించిన తీరు క్రికెట్ అభిమానులను కలిచివేసింది. అతను నడవలేక రెండు కర్రల సాయంతో వేదిక వద్దకు రావడం అందరినీ ఆందోళనకు గురిచేసింది. గత సీజన్ ఛాంపియన్ కేకేఆర్ జట్టులో కీలక పాత్ర పోషించిన ఈ యువ బౌలర్ లేకపోవడం జట్టుకు పెద్ద లోటుగా మారనుంది. హర్షిత్ రాణాకు మోకాలికి తీవ్రమైన గాయం కావడమే దీనికి కారణం. 2026 టీ20 వరల్డ్ కప్ ప్రారంభానికి ముందు సౌతాఫ్రికాతో జరిగిన వార్మప్ మ్యాచ్‌లో అతను గాయపడ్డాడు. ఈ గాయం కారణంగానే అతను వరల్డ్ కప్ జట్టు నుంచి తప్పుకోవాల్సి వచ్చింది, అతని స్థానంలో మొహమ్మద్ సిరాజ్ జట్టులోకి వచ్చాడు. ఫిబ్రవరి 9, 2026న ముంబైలోని ఒక ప్రముఖ ఆసుపత్రిలో హర్షిత్ కు మోకాలి శస్త్రచికిత్స జరిగింది. ప్రస్తుతం అతను కోలుకుంటున్నప్పటికీ, మైదానంలోకి దిగడానికి కనీసం 2 నుంచి 3 నెలల సమయం పడుతుందని వైద్యులు స్పష్టం చేశారు. ఐపీఎల్ మార్చి 28 నుంచే ప్రారంభం కానుండటంతో అతను ఆడటం అసాధ్యమని తెలుస్తోంది. బీసీసీఐ వార్షిక అవార్డుల వేడుకలో హర్షిత్ రాణాకు బెస్ట్ ఇంటర్నేషనల్ డెబ్యూ (పురుషుల విభాగం) అవార్డు లభించింది. అయితే, అతను స్టేజ్ ఎక్కి అవార్డు తీసుకునే స్థితిలో కూడా లేకపోవడంతో, ఐపీఎల్ చైర్మన్ అరుణ్ ధూమల్ స్వయంగా కిందకు దిగివచ్చి హర్షిత్ కు అవార్డును అందజేశారు. ఈ దృశ్యం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అభిమానులు గెట్ వెల్ సూన్ హర్షిత్ అంటూ మెసేజ్ లు పెడుతున్నారు. కేకేఆర్ తరఫున డెత్ ఓవర్లలో పొదుపుగా బౌలింగ్ చేస్తూ వికెట్లు తీసే హర్షిత్ లేకపోవడం శ్రేయస్ అయ్యర్ సేనకు పెద్ద తలనొప్పిగా మారింది.గత 2024 ఐపీఎల్ సీజన్ లో కేకేఆర్ ఛాంపియన్ గా నిలవడంలో హర్షిత్ రాణా కీలక పాత్ర పోషించాడు. అతని అగ్రెసివ్ బౌలింగ్, వికెట్లు తీసే నైపుణ్యం జట్టుకు వెన్నెముకగా నిలిచాయి. ఇప్పుడు అతను దూరం కావడంతో అతని స్థానాన్ని భర్తీ చేసే మరో ఫాస్ట్ బౌలర్ కోసం కేకేఆర్ మేనేజ్మెంట్ వెతుకులాట ప్రారంభించింది. మరోవైపు, గాయం తీవ్రత దృష్ట్యా అతను టీమిండియా భవిష్యత్తు సిరీస్ లకు కూడా అందుబాటులో ఉంటాడా లేదా అన్నది సందేహంగా మారింది.

# వన్ బ్యాటిల్ ఆఫ్టర్ అనదర్

## ఆస్కార్‌లు పండించిన మూవీ -ఏకంగా ఆరు ఆస్కార్‌లు ప్రదానం






కథలో బలం, పాత్రల మధ్య సంఘర్షణ ఉండాలే గానీ.. బాక్సాఫీసు లెక్కలతో పని లేకున్నా పురస్కారాల పంట పండుతుందని వన్ బ్యాటిల్ ఆఫ్టర్ అనదర్ సినిమా నిరూపించింది. సినీ రంగం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే అకాడమీ అవార్డుల్లో ఒకటి కాదు.. రెండు కాదు ఏకంగా ఆరు 'ఆస్కార్ లు అందుకుంది. బిడ్డ నమ్మకం గెలుచుకోవడం కోసం ఓ తండ్రి పడే తపనను హృద్యంగా తీర్చిదిద్ది ఉత్తమ దర్శకుడిగానూ అవార్డు అందుకున్నారు పాల్ థామస్ అండర్సన్. బ్లాక్ కామెడీ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన చిత్రంలో లియోనార్డో డికాప్రియో కీలక పాత్ర పోషించారు. విప్లవకారుల గ్రూప్ ఫ్రెంచ్ 75లో సభ్యులైన ప్యాట్ కల్హౌన్ (లియోనార్డో డికాప్రియో), పెర్ఫిడియా బేవర్లీ హిల్స్ (టియానా టేలర్) సహజీవనంలో ఉంటారు. ఓ నిర్బంధ కేంద్రం నుంచి వలసదారులను విడిపించే క్రమంలో అక్కడి కమాండింగ్ అధికారి స్టీవెన్‌ను పెర్ఫిడియా అవమానిస్తుంది. దీంతో వీరిద్దరిపైనా అతడు పగ పెంచుకుంటాడు. ఆ తర్వాత ఓ కేసులో ఆమెను పట్టుకున్న స్టీవెన్.. తనతో ఏకాంతంగా గడిపితే విడిచిపెడతానని షరతు పెడతాడు. ఇందుకు పెర్ఫిడియా అంగీకరిస్తుంది. కొంతకాలానికి ఆమె బిడ్డకు జన్మిస్తుంది. కానీ, ఆ చిన్నారిని, తన భాగస్వామి ప్యాట్‌ను వదిలేసి మళ్లీ విప్లవం బాట పడుతుంది. ఈ క్రమంలోనే స్టీవెన్ సాయంతో మెక్సికోకు వెళ్లిపోతుంది. దీంతో ప్యాట్ ఒంటరి తండ్రిగా చిన్నారి చార్లీన్‌ను పెంచుతాడు. ఈ క్రమంలో వారికి ఎన్నో అవమానాలు ఎదురవుతాయి. మరోవైపు.. అవినీతి అధికారి అయిన స్టీవెన్ అమెరికా సెక్యూరిటీ ఏజెన్సీస్‌లో అగ్రస్థాయికి ఎదుగుతాడు. 16ఏళ్ల తర్వాత పెర్ఫిడియా జన్మనిచ్చిన చిన్నారికి తానే అసలైన తండ్రినని తెలుసుకున్న స్టీవెన్.. ఆమెను చంపేందుకు కుట్రలు పన్నుతాడు. ఈ విషయం తెలుసుకున్న ప్యాట్ అలియాస్ బాబ్.. ఇన్నాళ్లూ సొంతబిడ్డగా పెంచుకున్న చార్లీన్‌ను కాపాడేందుకు ఏం చేస్తాడు? ఆ పోరాటంలో అతని ఆలోచనలు, సంబంధాలు, నైతిక విలువలు ఎలా మారతాయి? స్వార్థం తన పరిస్థితులను ఎలా మార్చేసింది? తల్లి మీద కోపం, పెంచిన తండ్రి మీద అనుమానంతో ఎటూ తేల్చుకునే స్థితిలో ఉన్న చార్లీన్ నమ్మకాన్ని ప్యాట్ ఎలా గెలుచుకోగలిగాడు? అన్నదే ఈ చిత్ర కథ. 2000 నాటి వైన్‌లాండ్ నవల ఆధారంగా దర్శకుడు పాల్ థామస్ అండర్సన్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. గతేడాది సెప్టెంబరు 26న వార్నర్ బ్రదర్స్ నిర్మాణ సంస్థ ఈ సినిమాను విడుదల చేసింది. బాక్సాఫీసు వద్ద కాసుల వర్షం కురిపించకపోయినా.. అండర్సన్ కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాగా నిలిచింది. అటు విమర్శకుల ప్రశంసలతో పాటు అనేక పురస్కారాలు సాధించింది. తాజాగా జరిగిన ప్రతిష్ఠాత్మక ఆస్కార్ అవార్డుల్లో మొత్తం 13 విభాగాల్లో ఈ సినిమా నామినేషన్లలో నిలిచింది. ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ సహాయ నటుడు, ఉత్తమ అడాప్టెడ్ స్క్రీన్‌ప్లే, ఉత్తమ క్యాస్టింగ్, ఉత్తమ ఎడిటింగ్ విభాగాల్లో ఆరు పురస్కారాలు అందుకుంది. తండ్రి పాత్రలో లియో తన బిడ్డ కోసం పడే తపన ప్రేక్షకులను కంటతడి పెట్టిస్తుంది. ప్రస్తుతం ఈ సినిమా హాట్‌స్టార్, అమెజాన్ ప్రైమ్ వీడియోలో అందుబాటులో ఉంది.



# ఆస్కార్‌లో ధర్మేంద్ర, కోటలకు నివాళి

అద్భుతమైన నటనతో కోట్ల మంది అభిమానులను సొంతం చేసుకొని.. గతేడాదిలో తుదిశ్వాస విడిచిన నటీనటులకు ఆస్కార్ నివాళులర్పించింది. లాస్ ఏంజెలెస్‌లో జరిగిన 98వ ఆస్కార్ అవార్డుల వేడుకలో ప్రపంచవ్యాప్తంగా సినీరంగం కోసం కృషి చేసిన గొప్ప కళాకారులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా హాలీవుడ్ ప్రముఖులతో పాటు భారతీయ సినిమా నుంచి ధర్మేంద్ర, మనోజ్ కుమార్, బి.సరోజాదేవి, కోట శ్రీనివాసరావు వంటి దిగ్గజాల పేర్లను అకాడమీ తన అధికారిక వెబ్‌సైట్‌లో ప్రత్యేకంగా పొందుపరిచింది.

ఆస్కార్ వేడుక ప్రారంభంలో గతేడాది మరణించిన హాలీవుడ్ ప్రముఖులకు నివాళులర్పిస్తూ వీడియోను ప్రదర్శించారు. వారిని స్మరించుకుంటూ వారితో ఉన్న జ్ఞాపకాల గురించి కొందరు వేదికపై మాట్లాడారు. అయితే, ఆ వీడియోలో ధర్మేంద్రను చూపించకపోవడంతో అభిమానులు అసహనం వ్యక్తంచేస్తూ ఎక్స్ వేదికగా పోస్టులు పెట్టారు. సమయాభావం వల్ల వీడియోలో కొందరినే చూపారని.. ఆ తర్వాత అందరి పేర్లను అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచారని హాలీవుడ్ మీడియా పేర్కొంది. 89 ఏళ్ల వయసులో గతేడాది నవంబర్ 24న ధర్మేంద్ర తుదిశ్వాస విడిచారు. సినీ పరిశ్రమకు ఆయన చేసిన సేవలను గుర్తించిన కేంద్రం పద్మ విభూషణ్‌తో సత్కరించింది. ఇక 40 ఏళ్ల సుదీర్ఘ సినీ కెరీర్ కలిగిన కోట శ్రీనివాసరావు గతేడాది జులై 13న మరణించిన విషయం తెలిసిందే.

# బ్యాటిల్ ఆఫ్ గల్వాన్'. ...మాతృభూమిగా మార్పు



బాలీవుడ్ అగ్ర నటుడు సల్మాన్‌ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్'. తాజాగా మాతృభూమి పేరుతో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు. ఈ మేరకు కొత్త పేరుతో ఉన్న పోస్టర్‌ను సల్మాన్ ఖాన్ తన 'ఎక్స్' ఖాతాలో పంచుకున్నారు. దాదాపు ఆరేళ్ల క్రితం జరిగిన గల్వాన్ ఘర్షణల ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో సల్మాన్ ఖాన్.. కర్నల్ సంతోష్‌బాబుగా నటిస్తున్నట్లు సమాచారం. ఈ సినిమాకు అపూర్వ లఖియా దర్శకత్వం వహిస్తున్నారు. చిత్రాంగద సింగ్ కథానాయిక. గతేడాది డిసెంబరులో సల్మాన్ పుట్టినరోజును పురస్కరించుకొని ఈ చిత్ర టీజర్‌ను విడుదల చేయగా.. ప్రపంచవ్యాప్తంగా విశేష ఆదరణ లభించింది. అయితే, నాడు దీనిపై చైనా అధికారిక మీడియా అక్కసు వెళ్లగక్కింది. చైనాపై వ్యతిరేకతను రెచ్చగొట్టేందుకు చరిత్రను వక్రీకరిస్తున్నారంటూ నోరు పారేసుకుంది. ఈ చిత్రం జాతీయవాద మెలోడ్రామా అని చైనా ఆరోపించింది. ఈ పరిణామాల వేళ తాజాగా సినిమా పేరును మార్చడం గమనార్హం. వాస్తవానికి ఈ చిత్రాన్ని ఏప్రిల్ 17న విడుదల చేయనున్నట్లు తొలుత వార్తలు వచ్చాయి. ఇప్పుడు పేరు మార్పుతో దీని విడుదల మరింత ఆలస్యమయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఆగస్టులో దీన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు సమాచారం.

# సూర్య 'విశ్వనాథ్ అండ్ సన్స్' టీజర్ విడుదల



తమిళ స్టార్ హీరో సూర్య, యంగ్ డైరెక్టర్ వెంకీ అట్లూరీ కాంబినేషన్ తెరకెక్కుతున్న సినిమా 'విశ్వనాథ్ అండ్ సన్స్'. కుటుంబ కథా చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో మమిత బైజు, రాధిక శరత్‌కుమార్, రవీనా టాండన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన పోస్టర్స్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ మూవీ టీజర్ ను మేకర్స్ విడుదల చేశారు. సార్/వాతి, లక్కీ భాస్కర్ వంటి వరుస విజయాల తర్వాత సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై నిర్మాతలు సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య కలిసి ఈ మూవీని నిర్మిస్తున్నారు. తమిళ్, తెలుగు ద్విభాషా చిత్రంగా రూపొందుతున్న ఈ సినిమా జూలైలో ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది.

# చిన్న నిర్మాతలతో ఏపీ, తెలంగాణ సీఎంలు చర్చలు జరపాలి : చదలవాడ శ్రీనివాసరావు



తెలుగు చిత్ర పరిశ్రమకు చిన్న నిర్మాతలే వెన్నెముక అని, అయితే ప్రస్తుతం వారి మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని ప్రముఖ నిర్మాత చదలవాడ శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న నిర్మాతలను ఆదుకునేందుకు రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వారితో చర్చలు జరపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఫిల్మ్ క్రిటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాదు, సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో చదలవాడ మాట్లాడారు.

పరిశ్రమలో ఎక్కువ సినిమాలు తీసేది చిన్న నిర్మాతలేనని, కానీ వారి పరిస్థితి దయనీయంగా ఉందని అన్నారు. చిన్న సినిమాలకు ప్రభుత్వ సపోర్ట్ కన్నా ఫిల్మ్ ఛాంబర్, ప్రొడ్యూసర్ కౌన్సిల్ మద్దతు ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు. పెద్ద చెట్టుకు విత్తనం ఎంత ముఖ్యమో, ఇండస్ట్రీకి చిన్న సినిమా కూడా అంతే ముఖ్యమన్నారు. దాన్ని బతికిస్తేనే పరిశ్రమ పచ్చగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఒకప్పుడు చిరంజీవి, జూనియర్ ఎన్టీఆర్, విజయ్ దేవరకొండ నుంచి దర్శకులు దాసరి నారాయణరావు, రాజమౌళి వరకు అందరూ చిన్న సినిమాలతోనే తమ ప్రస్థానాన్ని మొదలుపెట్టారని చదలవాడ గుర్తుచేశారు. ప్రస్తుతం సినిమాలు తీయడానికి చాలామంది ఆసక్తితో వస్తున్నా, వాటిని థియేటర్లలో విడుదల చేయడం కష్టంగా మారిందన్నారు. గతంలో చంద్రబాబు హయాంలో చిన్న సినిమాలకు సబ్సిడీలు ఇచ్చేవారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు కలిసి ఒక కమిటీ వేసి, చిన్న నిర్మాతలను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలని చదలవాడ శ్రీనివాసరావు కోరారు.

# నభా గ్లామర్ టచ్..

సినిమా ఇండస్ట్రీలో అందం, అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ ఇండస్ట్రీలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును సొంతం చేసుకుంది ప్రముఖ హీరోయిన్ నభా నటేష్. నన్ను దోచుకుందువటే సినిమాతో సినిమా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన నభా నటేష్ మొదటి సినిమాతోనే కుర్రాళ్ల ఫేవరెట్ హీరోయిన్ లా మారిపోయింది. తర్వాతి కాలంలో ఒక్కో సినిమాలో అవకాశాన్ని అందుకుంటూ తనకంటూ ఒక ఐడెంటిటీ క్రియేట్ చేసుకోవాలనుకున్న నభా నటేష్ కి పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో రామ్ పోతినేని హీరోగా నటించిన ఇస్మార్ట్ శంకర్ మంచి హిట్ అందించింది .ఈ సినిమాతో ఇస్మార్ట్ బ్యూటీగా పేరు దక్కించుకుంది. చివరిగా డార్లింగ్ సినిమాలో నటించిన ఈమె.. 2022 తర్వాత మళ్లీ ఇండస్ట్రీలో కనిపించలేదు.. కారణం యాక్సిడెంట్.. ఈ యాక్సిడెంట్ తర్వాత మళ్లీ కోలుకున్న ఈమె ఇప్పుడు మళ్లీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. ఏకంగా రెండు పాన్ ఇండియా చిత్రాలతో బిజీగా మారింది. అలా స్వయంభు, నాగబంధం చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. త్వరలో స్వయంభూ సినిమా ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో మరొకవైపు తన గ్లామర్ తో ఆకట్టుకునే ప్రయత్నం చేసింది.. అందులో భాగంగానే నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటూ ఫోటోలు షేర్ చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్న నభా నటేష్ మరోసారి గ్లామర్ టచ్ తో సోషల్ మీడియాను హీటెక్కించింది.వైట్ అండ్ పింక్ కాంబినేషన్లో ఉన్న శారీ ధరించి తన అందాలతో మిస్మరైజ్ చేసింది. కొంటెగా కవ్విస్తూ తన చూపులతో మాయ చేసింది. విభిన్నమైన ఫోజులతో ఫోటోలను షేర్ చేసిన నభా నటేష్ అందానికి అభిమానులు ముగ్ధులవుతున్నారు. ఈమధ్య కాలంలో తన సినిమా ప్రమోషన్స్ లో భాగంగానే ఇలా రోజుకొక గ్లామర్ ఫోటో షేర్ చేస్తూ అభిమానులను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఒకవైపు ఇలా గ్లామర్ ఫోటోలు.. మరొకవైపు సినిమా ప్రమోషన్స్ లో భాగంగా సినిమాలకు సంబంధించిన అప్డేట్స్ వదులుతూ మరింత పాపులారిటీ అందుకుంది.



